విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## చొరబాటు దారులూ పారిపోండి

- వెళ్లగొట్టక ముందే పారిపోతే మంచిది
- జైల్లో పెట్టి తిండి పెట్టేది లేదు
- బంగ్లాదేశ్ వలసదారులకు సిఎం సువేందు హెచ్చరిక
- సరిహద్దుల వద్దకు చేరుకుంటున్న అక్రమవసలదారులు

**కోల్‌కతా,మే26 :** పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగానే బెంగాల్‌లోని అక్రమవలసదారుల పై సువేందు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. బంగ్లాదేశీయులను వారి స్వదేశానికి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సీఎం బెంగాల్ సీఎం సువేందు అధికారి చొరబాటుదారులకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బెంగాల్ నుంచి వెళ్లగొట్టకముందే పారిపోవాలని సూచించారు. బంగ్లా ప్రజలు స్వచ్ఛందంగా

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 ● సంచిక : 132 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi బుధవారం 27 మే 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## చాపకింద నీరులా

# ఎబోలా వ్యాప్తి!




ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు. గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమూనాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చి ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది. ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30? మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జర్జ÷న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానం

**రైతుల నుంచి నేరుగా ప్రజలకు ఉత్పత్తులు**

**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,మే26 :** రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరేలా కొత్త మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయం, ఆక్వా, పశుసంవర్ధక రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యడవోలు సమీపంలో 'కోకో సిటీ' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు జులై నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కడప జిల్లా పులివెందులలో నిర్మాణంలో ఉన్న ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేసినట్లు సీఎం పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత పరిశీలనకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆక్వా రంగానికి ప్రోత్సాహంగా కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపజేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే మత్స్యకారుల సంక్షేమం కోసం 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రైతులు, మత్స్యకారులు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

-------------

## శుద్ధి యురేనియం అప్పగించాల్సిందే

**ఇరాన్‌తో చర్చలపై తాజాగా ట్రంప్ వెల్లడి**



**వాషింగ్టన్,మే26 :** అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు

మిగతా 2వ పేజీలో..

## టిడిపి కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు

**ఈ మహానాడు గిన్నిస్ రికార్డు ఎక్కబోతోంది**

**టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా**

**అమరావతి,మే26 :** తెలుగుదేశం పార్టీ ఈసారి నిర్వహించే మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కబోతుందని ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడుతో అనుసంధానం కాబోతున్నారని పేర్కొన్నారు. మంగళవారంమంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. ఇప్పటివరకు 1851 క్లస్టర్లతో సాంకేతికంగా మ్యాపింగ్, అనుసంధానం పూర్తయిందని తెలిపారు. మిగతా 24 క్లస్టర్లలో నెట్ కవరేజ్ లేకపోవడంతో వారందరిని మండల కేంద్రాలకు తీసుకువచ్చి మహానాడులో పాల్గొనే విధంగా చేస్తున్నామని వివరించారు. మొత్తం 20 తీర్మానాలు రెండు రోజుల్లో పూర్తిచేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ తీర్మానాలపై రెండు రోజుల్లో 65 నుంచి 80

మిగతా 2వ పేజీలో..

## మరోమారు పెరోల్‌పై బయటకు డేరాబాబా

**9 ఏళ్లలో 16 సార్లు పెరోల్ పొందిన గుర్మీత్**

**న్యూఢిల్లీ,మే 26 :** అత్యాచార కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ అలియాస్ డేరా బాబా మరోసారి 30 రోజుల పెరోల్‌పై విడుదలయ్యారు. హరియాణాలోని సునారియా జైలు నుంచి మంగళవారం బయటకు వచ్చారు. 2017లో శిక్ష పడిన తర్వాత ఆయనకు 16వసారి పెరోల్ లభించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తన శిష్యురాళు ఇద్దరిపై అత్యాచారానికి ఒడిగట్టిన నేరానికి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ మరోసారి పెరోల్‌పై విడుదలయ్యారు. 2017లో అతడికి శిక్ష పడిన నాటినుంచి పెరోల్‌పై తాత్కాలికంగా విడుదలవడం ఇది 16వ సారి. శిక్ష అనుభవిస్తున్న గత 9 ఏళ్లలో 400 రోజులకు పైగా అతడు జైలు బయటే గడిపాడు. ప్రస్తుత పెరోల్ కాలంలో డేరా బాబా సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయంలోనే ఉంటారని న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. 2002లో ఒక జర్నలిస్టు హత్య కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు డేరా బాబాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించగా.. ఏడేళ్ల జైలు జీవితం తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. ఆ తర్వాత,

మిగతా 2వ పేజీలో..

## శిరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ



- ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ
- వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు

**న్యూఢిల్లీ,మే 26 :** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని

మిగతా 2వ పేజీలో..

## డిజిటల్ యుగంలో ప్రజలకు వైఫై ముఖ్యం

**అందుబాటులో టెక్నాలజీ అవసరం**

**పిఎం వాణిపై సమీక్షించిన మంత్రి పెమ్మసాని**

**న్యూఢిల్లీ,మే26 :** పీఎం వాణి ద్వారా ప్రతి పౌరుడికీ సులభమైన పబ్లిక్ వైఫై అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో పీఎం వాణి అమలుపై ఉన్నతాధికారులతో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు, ప్రయాణికులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులు సహా ప్రతి ఒక్కరికీ

మిగతా 2వ పేజీలో..



## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

**సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు**

**భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం**

హైదరాబాద్,మే26 : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'

మిగతా 2వ పేజీలో..



# శివరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ



**మొదటి పే తరువాయి..**
శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

# టిడిపి కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు

**మొదటి పేజి తరువాయి..**
మంది వరకు మాట్లాడుతారని చెప్పారు. మహిళలే కేంద్రంగా ఈసారి మహానాడు జరగనుందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు వస్తాయని చెప్పారు. ఏపీలో అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డుపడటం, రాజధాని అమరావతి, పోలవరంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మాట్లాడతామని అన్నారు. వైసీపీ హయాంలో చేసిన అరాచకాలపై కూడా మహానాడులో చర్చిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. మహానాడులో జగన్ అండ్ కో ప్రజా వ్యతిరేక చర్యలపై చర్చించడంతో పాటు తీర్మానం కూడా చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాజకీయ తీర్మానం కూడా ఉంటుందని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహానాడు జరుగుతుందని చెప్పుకొచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. సాంకేతికంగా కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అనుసంధానం చేశామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# మరోమారు పెరోల్‌పై బయటకు డేరాబాబా

**మొదటి పేజి తరువాయి..**
తన శిష్యురాళ్లపై లైంగిక వేధింపుల కేసులో 2017లో గుర్మీత్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధించారు. నాటినుంచి జైల్లోనే ఉంటున్నాడు. 2020 నుంచి ఇప్పటివరకు వివిధ కారణాలతో 16 సార్లు పెరోల్‌పై విడుదలై.. రోజులతరబడి బయటే తిరుగుతున్నారు. ఇప్పటికి గుర్మీత్ శిక్ష ప్రారంభమై 9 ఏళ్లు అవుతోంది. ఈ 9 ఏళ్ల కాలంలో ఆయన 400 రోజులకు పైగా జైలు బయటే గడిపారు. ప్రస్తుత పెరోల్ కాలంలో గుర్మీత్.. సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలో ఉండనున్నారు. అధికారులు కఠిన నిఘా మధ్య ఆయనను అక్కడికి తరలించినట్లు సమాచారం. గతంలో ఎన్నికల సమయాల్లో కూడా రామ్ రహీమ్‌కు పెరోల్ మంజూరు కావడం వివాదాస్పదమైంది. ప్రతిపక్ష పార్టీలు దీనిపై పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రామ్ రహీమ్ విడుదలయ్యే ప్రతిసారీ ఆయన అనుచరులు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఈసారి కూడా హరియాణా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.

# శుద్ధి యురేనియం అప్పగించాల్సిందే

**మొదటి పేజి తరువాయి..**
అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు. అధిక శుద్ధి చేసిన యురేనియం ద్వారా అణ్వాయుధాల తయారీ సాధ్యమవుతుందని, అందుకే దీనిపై కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడేందుకు అవసరమైతే మరింత కఠిన నిర్ణయాలు తీసుకుంటామని కూడా చెప్పారు . కాగా, తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. తాము ఆణ్వాయుధం కోసం వెంపర్లాడడం లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఇరాన్ శుద్ధి చేసిన ఆ యురేనియాన్ని అమెరికాకు అప్పగించాలని లేకపోతే నాశనం చేయాలని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. శుద్ధి చేసిన యురేనియంను నిర్వీర్యం చేసేందుకు అమెరికాకు అప్పగించాలి. లేకపోతే అటామిక్ ఎనర్జీ కమిషన్ లేక దాని సమానస్థాయి సంస్థ ఇరాన్‌తో సమన్వయం చేసుకొని.. ఒక ఆమోదయోగ్యమైన ప్రదేశంలో దానిని నాశనం చేయాలని ట్రంప్ రాసుకొచ్చారు. తన వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. 70కి పైగా హెజ్‌బొల్లా స్థావరాలను టా÷-గ్గ÷ట్ చేసింది. 10 కమాండ్ సెంటర్లు సహా ఆయుధ డిపోలను ధ్వంసం చేసినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది.

## నేడు ఢిల్లీకి తమిళనాడు సిఎం విజయ్

### ప్రధాని మోడీతే భేటీకి అవకాశం

**చెన్నై,మే26 :** తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ బుధవారం ఢిల్లీ పర్యటన చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోడీని కలిసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించారు. బుధవారం ఉదయం సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సహా విజయ్ ఢిల్లీకి చేరుకోనున్నారు. అలాగే ఈ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఆయన కలవనున్నారు. విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక ఇదే తొలి పర్యటన కావడం గమనార్హం.



# చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి!

**మొదటి పేజి తరువాయి..**
ప్రయాణించవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యాయి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై-రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్‌ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# చొరబాటు దారులూ పారిపోండి

**మొదటి పేజి తరువాయి..**
వెళ్లకపోతే.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతమున్న విదేశీయుల చట్టానికి లోబడే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించ డానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలని దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని.. వారిని తిరిగి తీసుకువెళ్లడం అక్కడి ప్రభుత్వ బాధ్యత అని సువేందు పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైల్లో పెట్టొద్దని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు. వారికి ఆశ్రయమిచ్చి, తిండి పెట్టడానికి వారేమైనా మన బంధువులా అని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం 'గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి' అనే నినాదంతో విదేశీయులను దేశం నుంచి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే అక్రమంగా రాష్ట్రంలోకి చొరబడినట్లు గుర్తించిన వారికి, సరైన పత్రాలు లేని వారికి తాత్కాలికంగా ఆశ్రయం కల్పించడానికి నిర్బంధ కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. మాల్దాలో తొలి నిర్బంధ కేంద్రాన్ని ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. త్వరలో మరిన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

**మొదటి పేజి తరువాయి..**
కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ది కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాల న్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానియా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అవినీతి రాజ్యం

- **అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్**
- **శంషబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్**
- **సింగరేణిలో కోట్ల రూపాయాల బొగ్గు మాయం**
- **కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు సంచలన ఆరోపణలు**

**హైదరాబాద్,మే26:** తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. భూములు ఆక్రమణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు స్మకమా÷-÷-లు జరుగుతున్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో - సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

### కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

కరీంనగర్,మే26 : రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివా, రాష్ట్ర ప్రభుత్వానివా అన్న విషయంపై సమాధానం చెప్పాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులను కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ పక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా 'రైతు గోస - బీజేపీ భరోసా' పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# డిజిటల్ యుగంలో ప్రజలకు వైఫై ముఖ్యం

**మొదటి పేజి తరువాయి..**
ప్రజా వైఫై కీలక ప్రజా సేవగా మారుతోందన్నారు. వినియోగదారులకు మరింత సులభతరం చేసేలా ల్యాప్ టాప్‌లు, ఇతర సెకండరీ పరికరాలకు క్యూఆర్ ఆధారిత లాగిన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.
మొబైల్ ద్వారా క్యూఆర్ స్కాన్ చేసి సులభంగా ల్యాప్‌టాప్‌ను కనెక్ట్ చేసుకునే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని చెప్పారు. తక్కువ సమయం ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారుల కోసం 15, 30, 60 నిమిషాల స్వల్ప కాల వినియోగ ఎ÷-లాన్లు ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్, మాల్స్, ప్రజా ప్రదేశాల్లో డిజిటల్ కనెక్టివిటీని మరింత సులభతరం చేయడమే లక్ష్యమన్నారు. పీఎం వాణి హాట్‌స్పాట్‌ల గుర్తింపును మరింత సులభతరం చేసేలా స్టాండర్డ్ నేమింగ్ విధానాన్ని తీసుకు వస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మరింత వేగవంతమైన, సురక్షితమైన, నమ్మకమైన ఇంటర్నెట్ సేవలు అందించేందుకు పీఎం వాణి వ్యవస్థలో సమగ్ర మార్పులు చేపడుతున్నామని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా లక్ష్యాలను అనుగుణంగా దేశంలో ప్రతి పౌరుడికి సులభమైన డిజిటల్ కనెక్టివిటీ అందుబాటులోకి తీసుకురావడమే తమ సంకల్పమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో పీఎం వాణి అమలు వేగవంతం, వినియోగదారుల అనుభవం మెరుగుదల, డిజిటల్ కనెక్టివిటీ విస్తరణ తదితర అంశాలపై అధికారులతో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు.

# ఖనిజాల తవ్వకం, శుద్ధిపై కీలక ఒప్పందం

### క్వాడ్ విదేశాంగ్ మంత్రలు సమావేశంలో ఎంఓయూ

**న్యూఢిల్లీ,మే26 :** కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి సరఫరాలను సురక్షితం చేసే ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించిన ఒప్పందంపై భారత్- అమెరికాలు సంతకాలు చేశాయి. మంగళవారం న్యూఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా అమెరికా- భారత్‌ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఇది చాలా సమయోచితమైన ? కీలకమైన విషయం అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సమక్షంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.
ఈ ఒప్పందం పటిష్టమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుందని, ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కీలక ఖనిజాలు, అరుదైన మూలకాల్ని తవ్వి తీయడానికి, వాటి నిర్వహణకు కీలకమని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. ఎన్నో సవాళ్లు, అదే సమయంలో ఎన్నో అవకాశాలు ఉన్న ఈ ప్రపంచంలో భారత్ ? అమెరికాల మధ్య ఉన్న సహకారం ఎంత సన్నిహితంగా ఉందో చెప్పడానికి ఇది మరో నిదర్శనం అని ఆయన అన్నారు. ఇక మార్కో మాట్లాడుతూ.. రూబియో అమెరికా ? భారతదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. అది ఇరు దేశాల జాతీయ ప్రయోజనాలకు ముఖ్యమైనదని ఆయన అన్నారు. మన ఆవిష్కరణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన కీలక ఖనిజాలు, సరఫరా గొలుసులకు ఇది దీర్ఘకాలిక విశ్వసనీయతనిస్తుంది. ఈ ఒప్పందంలో ఇరు దేశాలు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్నాయి. క్రిటికల్ మినరల్స్ ఫోరమ్‌లో ఫిబ్రవరి 4వ తేదీన భారత్ చేరినప్పుడే ఈ ఒప్పందానికి పునాది పడిందది' అని రూబియో తెలిపారు.

# మహానాడు కార్యక్రమాలను దిశానిర్దేశం చేసిన మంత్రి సారథి

- తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే మహానాడు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలి
- రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్ధసారథి



**నూజివీడు/ఏలూరు/మే:26** : నూజివీడు నియోజకవర్గం లోని నాలుగు మండలాలలో మరియు నూజివీడు పట్టణంలో 10 క్లస్టర్లలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని మహానాడు ఏర్పాట్లను మహానాడు స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, కూటమి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారథి. ఆగిరిపల్లి మండలంలో జరిగే మహానాడు ప్రాంగణాన్ని, ఏర్పాట్లను. మరియు పట్టణంలో జరిగే వివాన్ ఫంక్షన్ హాల్, కిరాణా మర్చట్ అసోసియేషన్ హాల్ లో నిర్వహించే మహానాడు కార్యక్రమ ఏర్పాటులను మరియు రూరల్ గ్రామమైన తుక్కులూరు లో నిర్వహించే మహానాడు స్థల ప్రాంగణాన్ని, ఏర్పాటులను పరిశీలించి, నాయకులకు దిశా నిర్దేశం చేసిన మంత్రివర్యులు. మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మహానాడుకు తరలివచ్చే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు త్రాగునీరు, మజ్జిగ, అల్పాహారం,భోజన ఏర్పాట్లు తగినంత ముందస్తుగా ప్రణాళికా బద్ధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి, ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూచుకోవాలని ఆదేశించారు. మరియు మహానాడుకు వచ్చే కార్యకర్తలకు రవాణా మరియు ఇతర ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ అధికారులు, మరియు నాయకులు కలిసి ఒకరినొకరు సమన్వయంతో కలసి పనిచేసి ఈ రెండు రోజుల మహానాడు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కూటమి నాయకులకు ఆదేశించిన మంత్రివర్యులు. మంత్రివర్యులు వెంట మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్,మాజీ వైస్ చైర్మన్ పి, సత్యనారాయణ, పి, నాగరాజు, నాని, సాయి,విజయ్, ప్రసాద్, నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, వై, శ్రీనివాస్, మధు, అది, రాము, కూటమి నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# అకాడమీల పేరుతో అక్రమ ఇంటర్ అడ్మిషన్లు చేస్తున్న సంస్థలను తక్షణమే మూసివేయాలి:

- తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్న వారి పైన క్రిమినల్ కేసులు పెట్టాలి:
- గజ్జెల శ్రీకాంత్ (SFI జిల్లా కార్యదర్శి)



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 26,(చట్టం బ్యూరో) :** అకాడమీల పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుపుతున్న విద్యాసంస్థలను తక్షణమే మూసివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ రోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (AO) సుధాకర్ గారికి ఒక వినతిపత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. కరీంనగర్ పట్టణంలో ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి లేకుండానే కొన్ని కోచింగ్ అకాడమీలు యథేచ్ఛగా అడ్మిషన్లు సాగిస్తున్నాయని మండిపడ్డారు. ముఖ్యంగా ఆకాష్, బన్సాల్, రాంక్ ఫోర్డ్ వంటి అకాడమీలకు ఎలాంటి ఇంటర్మీడియట్ కళాశాల అనుమతులు లేవు. అయినప్పటికీ, తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అకాడమీలు తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారూ. ఈ అకాడమీలలో చేరే విద్యార్థులను వేరే గుర్తింపు పొందిన ప్రైవేట్ కాలేజీలలో ఎన్‌రోల్ (జుఅతీశీశ్రీ) చేయిస్తూ, సదరు కాలేజీల యాజమాన్యాల నుండి భారీగా కమిషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. దీనివల్ల తాము అసలు ఏ కాలేజీలో చదువుతున్నామో కూడా తెలియని గందరగోళ స్థితిలో విద్యార్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ అధికారులు గతంలో పలుమార్లు హెచ్చరించినప్పటికీ, ఈ అకాడమీల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. అక్రమంగా విద్యార్థులను చేర్చుకుంటున్న ప్రైవేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి.అధికారులు ఇప్పటికైనా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అకాడమీలను ముట్టడిస్తామని, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఆవసంపల్లి వినయ్, సహాయ కార్యదర్శి దుర్గం భోగేశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ సన్నీ అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం బ్రతుకు ఆగం బాల్యవివాహాలు లేని తెలంగాణ కోసం కృషి చేద్దాం





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/మే 26 ,(చట్టం బ్యూరో) :** గంభీరావుపేట మండల కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహం వల్ల కలిగే అనర్థాలను వివరించడం జరిగింది. బాలలకు చిన్న వయసులో పెళ్లి చేయడం ద్వారా శారీరక సమస్యలు వస్తాయని మళ్లీ వారు గర్భం ధరించడం వలన వారికి శక్తిహీనతతో కూడిన రక్తహీనతతో కూడిన పోషకాహార లోపంతో కూడినటువంటి పిల్లలు జన్మించే అవకాశం ఉంటుంది వారు భవిష్యత్తులో అనేక రకాలైనటువంటి వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉంటుంది. ఇలా శారీరకపరంగా చూసినప్పుడు బాల్యవివాహాలను నివారించాలని సూచించారు. అలాగే సామాజిక ఆర్థిక మానసిక అంశాలలో కూడా బాల్యవివాహాలు అనేక రకాలైన ఇబ్బందులు కలిగిస్తాయని వివరించడం జరిగింది.సిరిసిల్ల డిఎస్పి శ్రీ నాగేంద్ర చారి మాట్లాడుతూ బాల్య వివాహం చెడ్డరీత్యా నేరమని అమ్మాయిలకు 18 సంవత్సరాల వయసు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకముందు పెళ్లి చేస్తే వారికి జైలు శిక్ష రెండు సంవత్సరాలు లక్ష రూపాయల జరిమానా కు గురి అవుతారని హెచ్చరించడం జరిగింది. అలాగే ఆధార్ కార్డును పుట్టిన తేదీకి ప్రామాణికంగా తీసుకోవడం జరగదని హెచ్చరించారు. పాఠశాల నుంచి =ఖూ బర్త్ సర్టిఫికెట్స్ మాత్రమే పరిగణలోకి తీసుకుంటారని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ పిల్లలు కెరీర్ మీద దృష్టి పెట్టాలని సూచించారు. స్నేహ క్లబ్బులు పిల్లల యొక్క ఎదుగుదలకు తోడ్పడతాయని వివరించారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు 18 సంవత్సరాలు నిండిన వారికే వర్తిస్తాయని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098, 181,100 24 గంటలు 365 రోజులు 65 రోజులు పని చేస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఏ రకమైన ఇబ్బందులు తలెత్తిన వెంటనే కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, సిడిపిఓ ఉమారాణి, సూపర్వైజర్ రేణుక, డిహబ్ – రోజా, డి సి పి ఓ కవిత, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది వీరబోయిన సాయిరాం సాయిరాం, అన్ని గ్రామాల సర్పంచులు అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

-----------

# ఓంకారేశ్వర పట్టణ సమైక్య సర్వసభ సమావేశం

## అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్.

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణలో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఎంపీడీవో కార్యాలయం నందు పట్టణ పేదరిక సంస్థ–మెప్మా ఆధ్వర్యంలో ఓంకారేశ్వర పట్టణ సమైక్య సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత,కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శడాక్టర్ అల్లం రమ. ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెప్మా విభాగానికి సంబంధించిన ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారానికి పురపాలక సంస్థ ముందుంటుందని తెలిపారు. మహిళల ఆర్థిక సాధకారతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని,స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలలు ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలాపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు, సబ్సిడీలు, అందిస్తూ వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నదని తెలిపారు.ప్రభుత్వ అమలు చేస్తున్న మహిళ సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని




మహిళలను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి శ్రీనివాసరావు,కౌన్సిలర్స్ వేముల భారతి, కనుకుల సుభద్ర,డిఎంసి విజయ, అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి పూలమ్మ , కోశాధికారి శ్యామల , మున్సిపాలిటీ ఆర్పీలు, సమైక్య అధ్యక్షురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో మహిళా తహసిల్దార్

### 2లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

**మేడ్చల్,మే26** రాష్ట్రంలో మరో అవినీతి అధికారిణి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. సోమవారం ఇద్దరు, మంగళవారం మరో ఇద్దరు అధికారులకు చిక్కడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలానికి చెందిన తహసీల్దార్ టి.సుచరిత రెండు లక్షల రూపాయలు తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో ఆమె డ్రైవర్ వి నాగేష్‌ను కూడా అరెస్టు చేశారు. 30 ఎకరాల వ్యవసాయ భూమిలో నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తును ఆమోదించాలని తహసీల్దార్‌ను కోరగా అందుకు రూ.30లక్షలు డిమాండ్ చేశారు. దీంతో ఫిర్యాదుదారుడు ఏసీబీని ఆశ్రయించగా మంగళవారం మధ్యాహ్నం కార్యాలయంలో తహసీల్దార్ ప్రైవేట్ డ్రైవర్ నాగేష్‌కు రూ.2లక్షలు అందజేశాడు. డ్రైవర్ ఆ డబ్బును తహసీల్దార్ సుచరితకు ఇస్తుండగానే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి లంచం డబ్బును పట్టుకున్నారు. ఆమెతో పాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

# విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

- పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలి
- కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేయాలి
- ఏ ఐ ఎస్ బి రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ మే 26 ,(చట్టం బ్యూరో ) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ పాఠశాలలో విద్య హక్కు చట్టం ఈ నూతన విద్యా సంవత్సరంలో పకడ్బందీగా అమలు చేయాలని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించి రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై చిత్తశుద్ధిని చాటుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విపరీతమైన ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని తక్షణమే కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రవేట్ పాఠశాలలలో 25% విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత సీట్లను ఇవ్వాలని ఇచ్చే విధంగా ప్రభుత్వం నిరంతరం చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ పూర్తిస్థాయిలో కార్పొరేట్ పాఠశాలలకు దాసోహం అయిందని ఆ విధానాన్ని మానుకొని తక్షణమే విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మెట్టు రాకేష్, ఏ ఐ ఎస్ బి జిల్లా నాయకులు సతీష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోను అందజేత




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 26,( చట్టం బ్యూరో) :** కరీంనగర్ రూరల్, ముకేష్ కుమార్ అనునతడు నగునూరు వద్ద తన యొక్క ఇన్ఫినిక్స్ సెల్ ఫోన్ పోగొట్టుకొనగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినారు పోలీసులు సి.ఈ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న సెల్ ఫోనును ట్రేస్ చేసి గోదాంగడ్డ , కరీంనగర్ లో పట్టుకోవడం జరిగింది. అట్టి ఫోను యజమాని అయిన ముకేష్ కుమార్‌కు ఇన్స్పెక్టర్ ఏ.నిరంజన్ రెడ్డి గారు సెల్ ఫోను ను అందజేశారు సెల్ ఫోన్ ట్రేస్ చేయడంలో కృషి చేసిన టెక్ టీం కానిస్టేబుల్ చిట్యాల రాంసాయి మరియు పద్మజలను సి నిరంజన్ రెడ్డి అభినందించారు.

## జగిత్యాల లో రైతుల పక్షాన ప్రశ్నించిన అశోక్ అనే డ్రైవర్ ని తొలగించారని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం

### మంత్రి పొన్నం ప్రభాకర్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 26,( చట్టం బ్యూరో) :** అతను కేవలం ఆర్టీసీ హైర్ (కిరాయి)బస్సు డ్రైవర్.. ఆర్టీసీ ఉద్యోగి కాదు. అయినప్పటికే అతన్ని ఉద్యోగం నుండి తొలగించవద్దని బస్సు యాజమాన్యానికి సూచించాం, అశోక్ రైతుల పక్షాన మాట్లాడారు ,అది స్వాగతిస్తున్నాం కేంద్రం ధాన్యం కొనుగోలు లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది.. అయినప్పటికీ కొనుగోళ్లు సాఫీగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటోంది. ఈ అంశాన్ని ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేయవద్దు.

# జీఓ 17 రద్దు కొరకు చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని పిలుపు ;

**కొంకటి శేఖర్**

SC.ST.BC.mynarty JAC ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 26 ,(చట్టం బ్యూరో) ::** కరీంనగర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ూజ, ూ ,బీసీ మరియు మైనార్టీ నోట్లో మట్టి కొట్టి 100 ల కోట్లకు ఉన్న సంస్థలకు అప్పజెప్పే అటువంటి జీఓ 17 ను రద్దు చెయ్యాలని అని అన్నారు గత ప్రభుత్వం స్థానికులకు గురుకుల టెండర్లు ఇచ్చింది నిరుద్యోగాన్ని కట్టడి చేసే విధంగా స్థానికులకే అవకాశం ఇచ్చింది కానీ ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం వచ్చాక స్థానికకేతురులకు టెండర్లు ఇచ్చే విధంగా కుట్ర పన్నుతోంది .కమిషన్ కోసం కక్కృతి పడుతూ స్థానికుల నోట్లో మట్టి కొడుతుంది .దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాపంగా ఇ నేల 30వ తేదీన ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతున్నాం అని అన్నారు ఇ కార్యక్రమాంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల కన్వీనర్ మరియు కో కన్వీనర్లు జిల్లా ఇంచార్జి లు పాల్గొని హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ఈ శనివారం నిర్వహించే జీవో 17 రద్దు సభకు ఉమ్మడి కరీంనగర్ నుండి 1000 మందికి తగ్గకుండా తరలి రావాలని కోరుతూ ఉమ్మడి పరిధిలో ఉన్న మిగతా పెద్దపల్లి,సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల వారిగా ఇంచార్జ్ లతో పాటు కో ఆర్డినెటర్ లను నియమిస్తూ వేసవి కాలం అయినప్పటికీ తగు జాగ్రత్తలు తీసుకుంటూ తరలివెళ్లాలి అని పిలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ జన్ను. స్వరూప,ఫిఫ్ రాష్ట్ర కార్యదర్శి దుస్సా కుమార్ స్వామి .కరీంనగర్ జిల్లా ఇంచార్జి మేకల.రవీందర్ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి మోలుమురి శేఖర్ బీసి సంఘం నాయకులు ఉరుమల్ల విశ్వం ఆకెనపల్లి శిరీష.స్వేరో జిల్లా అధ్యక్షులు జెట్టపల్లి అనిల్ .కళ్లేపల్లి తిరుపతి .కళ్లేపల్లి అరవింద్ .బడుగు నవీన్ .ప్రసాద్ .రిషి .సదనందం తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్, ఆప్ ఎజెండాతో కాక్రోచ్ పార్టీ

భారత రాజకీయాల్లో యువత ప్రవేశించాలి. నేతల అక్రమాలను ప్రశ్నించాలి. అక్రమాలను నిలదీయాలి. అక్రమార్కులను ఎండగట్టాలి. పాచిపోయిన విధానాలను తూర్పరా పట్టాలి. ఈ దేశానికి ఏది అవసరమో దానిని ఎజెండగా ముందుకు తీసుకుని రావాలి. కానీ యువత ఎందుకనో అచేతనంగా ఉంటోంది. ఓటు వేయడానికే బద్ధకిస్తోంది. జెన్ జి అంటూ వార్తలు వస్తున్నా..గట్టిగా నిలబడి రాజకీయ అవినీతిని నిలదీయడం లేదు. రాజకీయ అక్రమాలను నిలదీయడం లేదు. కానీ కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఆన్‌లైన్ వేదికగా పుట్టుకు వచ్చిన ఓ పార్టీకి కోట్లల్లో లైక్‌లు కొడుతూ..వస్తున్నారు. నిజంగానే ఈ పార్టీ పెట్టిన వారు..దీని లక్ష్యం గురించి ఆలోచిస్తే..అసలు విషయం బయటపడుతుంది. పక్కాగా కాంగ్రెస్, ఆప్ పార్టీల ఎజెండాతో ఇది అవతరించింది. ఇందులో ప్రధాన ఎజెండాలో ఉన్న ఐదు హామీలు కాంగ్రెస్, ఆప్‌లవే అని చెప్పాలి. ఈ రెండు పార్టీల సూత్రధారులుగా అభిజిత్ అన్న వ్యక్తి అమెరికా నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించిన ఈ పార్టీ కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తిందని ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ జస్టిస్ సూర్యకాంత ఏ సమయంలో ఎవరిని ఉద్దేశించి, ఎందుకు బొద్దింకులు, పరాన్న జీవులు అన్నాడో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా బొద్దింకల పార్టీ అంటూ ప్రకటించడం, దానికి గొర్రెల్లాగా మద్దతు తెలపడం దారుణం. ఇది ఓ రకంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. కొందరు ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా, ఆర్టిఐ కార్యకర్తల్లాగా సమాజం మీద పడి పోతున్నారన్న సందర్భంగా జస్టిస్ట్ సూర్యకాంత బొద్దింకలు పదాన్ని వాడారు. నిజంగానే జెన్‌జీ పోరాటం చేయాల్సిన సామాజిక రుగ్మతలు ఉన్నాయి. పాలకుల దుష్ట పన్నాగాలను దునుమాడాలి. మన విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు గొంతెత్తాలి. మన వైద్యారోగ్య రంగాన్ని ప్రైవేటుకు తాకట్టు పెట్టినందుకు నిలదీయాలి. స్వాతంత్రోద్యమ కాలంలోనూ, ఆ తరవాత కూడా యువత దేశంలో కీలక భూమిక పోషించింది. అసోంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా అస్సాగణపరిషత్ చేసిన పోరాటం అనన్యసామాన్యం. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ తొలిదశ, మలిదశలోనూ యువతే కీలక భూమిక పోషించింది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి కేవలం కాంగ్రెస్, ఆప్ గేమ్ ప్లాన్‌లో యువత పడిపోవడం దౌర్భాగ్యం. నిజానికి చట్టసభల్లో అటు పార్లమెంటులోనూ,ఇటు అసెంబ్లీల్లోనూ కొన్ని కుటుంబాలే ఏళ్లుగా పట్టుకుని వేళ్లాడుతున్నాయి. ఆప్ చరిత్ర ఎవరికీ తెలియనిది కాదు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని హైజాక్ చేసుకుని వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారు. ప్రజల్లో కల్పించిన ఆశలను వమ్ముచేశారు. అన్నా హజరానేనే మోసం చేసి మనముందు ఇప్పుడు నిలబడ్డాడు. ఇకపోతే గబ్బిలాల్లాగా చట్టసభల్లో తరతరాలుగా కొందరే పట్టుకుని వేలాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి కొందరే పార్లమెంట్ లేదా, అసెంబ్లీల్లో ఉంటున్నారు. పార్లమెంటులో సోనియా, రాహుల్, ప్రియాంక ఉన్నారు. ఒకే కుటుంబం నుంచి వీరు ముగ్గురూ ఎందుకు ఉండాలి. అమిత్ షా కొడుకు ఏం అర్హత ఉందని బిసిసి అధ్యక్షుడయ్యారు. ఇలాంటివి ప్రశ్నించాలి. చంద్రబాబు కుటుంబంలో చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ, శ్రీభరత్, పురందేశ్వరిలు మాత్రమే ఎందుకు ఉండాలి. తెలంగాణలో వెంకటస్వామి ఇద్దరు కొడుకులు వివేక్, వినోద్‌లు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వివేక కొడుకు వంశీ ఎంపిగా ఉన్నారు. వీరంతా ఎస్సీ రిజర్వ్ కేటగిరీలో ఎంపికయ్యారు. మల్లు భట్టివిక్రమార్క బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మవతిలు కూడా ఒకే ఇంటినుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరే నాయకులా..ఇక వేరే వారు లేరా. తెలంగాణ ఉద్యమంలో యువత బలిదానాలు చేస్తే...కెసిఆర్, ఆయన కొడుకు, కూతురు, అల్లుడు, ఇంకా కొందరు బంధువులు తెలంగాణను భ్రష్టు పట్టించి దోచుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లుగా ఉన్నాయి. జెన్‌జీ అని చెప్పకుంటున్న యువత వీటిని నిలదీయాలి. కొందరే ఎల్లకాలం ప్రజాప్రతినిధులుగా ఎందుకు ఉండాలో అడగాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్-జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అయితే ముందే చెప్పినట్లు దీని ఎజెండా కేవలం కాంగ్రెస్, ఆప్ ఎజెండగా నిలవడమే పెద్ద లోపభూయిష్టంగా ఉంది. అసలు సమస్యలు వదిలి రిటైర్డ్ జడ్జిలని ఎంపిలుగా తీసుకో, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నిలదీస్తాం వంటివన్నీ కాంగ్రెస్ ఎజెండా. సుమారు 145 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సింది వీరే. వీరే ముందుండి నడపాల్సిన అసవరం ఉంది. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను తప్పుదోవ పట్టించేలా అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటుకు ముందుకు రావడం, యువతను ఆకట్టుకోవడం చేశాడు. అంతవరకు మంచిదే అయినా, ఆయన గతమంతా ఆప్‌లో పనిచేసిన అనుభవాన్ని మరువ రాదు. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకంటే కూడా 1.6 కోట్ల ఫాలోవర్స్‌తో దేశంలోనే అతిపెద్ద ఫాలోయింగ్ ఉన్నట్లుగా తేలింది. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్దాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను, ఉనికిని కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే అధికార పార్టీలోకి మారిపోతుంటారు. సిద్ధాంతాలు, విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే అవకాశవాద, ఫిరాయింపు నాయకులను ఈ బొద్దింకల పార్టీ నిలదీయగలిగితే మంచిదే. మన దేశ యువతరం ఆలోచనలు ఎంత ఉన్నతంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయనేదానికి వారి కార్యాచరణ ముఖ్యం. సమాజంలో పెరుగు తున్న అవినీతిని, రాజకీయ అస్థిరతను సంస్కరించేందుకు యువత నడుం బిగించాలి. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఆరోగ్యకర మైన వేదిక అవసరం ఉంది. దేశంలో నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్న పాలకులను ఎంతమాత్రం క్షమించ రాదు. వారు ఏ పార్టీ వారైనా నిలదీయల్సిందే. ప్రజల ముందు దోషులగా నిలబెట్టాల్సిందే. నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కూడా నిలదీయాల్సిందే. నేర చరిత్రలేని నాయకులు చట్టసభల్లో ఉండాలి. దేశం కోసం పాటుపడేవారంతా ప్రశ్నించటం నేర్చుకున్నప్పుడే భారత ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రశ్నించడం మంచిదే అయితే, అనేక అంశాలను ప్రశ్నించడం ఎజెండాగా చేసుకుంటే మంచిది. అంతే తప్ప మరో రాజకీయ పార్టీ సృష్టించిన వేదిక ద్వారా చేయడం మాత్రం సరికాదు.

# మహాసిమెంట్ కార్మికుల ఆందోళన

**జీతాలు పెంచాలంటూ కర్మాగారం ముందు ధర్నా**

అనకాపల్లి,మే26 : ఎన్నాళ్లు చేసిన అదే కూలి ? అదే స్థాయి, తమ లాభమే కానీ కార్మికుల కష్టం పట్టదా ? అంటూ కార్మికులు నిరసన చేపట్టారు. యలమంచిలి మండలంలోని ములకలపల్లి గ్రామంలో ఉన్న మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద మంగళవారం కార్మికులంతా తమ విధులను ఆపేసి యాజమాన్యం తీరును నిరసిస్తూ మెయిన్ గేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సంస్థలో వేరు వేరు కాంట్రాక్టర్ల ద్వారా దాదాపు 500 మంది పైగా రోజు వారి కూలితో పని చేస్తున్నారని కార్మికులు తెలిపారు. తామంతా సంస్థలో చేరి ఎన్ని సంత్సరాలయినా అదే స్థితిలో ఉన్నామని, చేరినప్పుడు ఉన్న కూలీనే ఇప్పటికీ ఇస్తున్నారు తప్ప ఏమాత్రం పెంచలేదని చెప్పారు. ఇప్పటివరకు సంస్థలో స్కిల్డ్ రూ.703, సెమీ స్కిల్డ్ రూ.560, అన్ స్కిల్డ్ రూ.470 మాత్రమే ఇస్తూ ఎలాంటి వారంతాపు సెలవులు లేవు, అనారోగ్య సెలవులు లేవు, ఏరోజు వస్తే ఆరోజు మస్తరు పద్ధతిలో నడుపుతున్నారని వివరించారు. ఈ కాంట్రాక్టు కార్మికులు ఏ స్థాయిలో చేరారో, మూడు, ఐదు, ఎనిమిది ఎన్ని సంవత్సరాలు గడిచినా అదే స్థాయిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంత్సరాలుగా ఎలాంటి కూలి పెంపు లేకుండా ఇటీవల రోజుకి రూ.9 పెంచుతూ, ఇది జూన్ నెల నుంచి అమలవుతుందని యాజమాన్యం ప్రకటించిందని తెలిపారు. ఈ పద్ధతి నచ్చని కార్మికులు తమ విధులు బహిష్కరించి ఉదయం నుంచి మండుటెండలోనే నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారంతపు సెలవుతో కూడిన నెల వారి జీతం చెల్లించాలి. 2 సంవత్సరాలు దాటి పని చేస్తున్న వారిని తరువాత స్థాయికి పంపాలి. యూనియన్ ఏర్పాటుకి అవకాశం కల్పించాలని కార్మికులు కోరారు.



# ఎండల తీవ్రత మరింత పెరుగుదల

## రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,మే26** : ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నట్టు వాతావరణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఎండల తీవ్రత మరింతగా కొనసాగనుంది. వరుసగా రోహిణి రెండోరోజు కూడా ఎండలు మండుతున్నాయి. నిజానికి రుతుపవనాలు ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ వాతావరణ మార్పులతో, జూన్ 5నుంచి 10 వరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉన్నదని తెలిపింది. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్నట్టు హెచ్చరించింది. 20 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 46.4, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3, ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో 46.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని తెలిపింది. రాష్ట్రంలో మరో నాలుగురోజులపాటు తీవ్రమైన ఎండలు, వడగాలులు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్టు తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ క్రమంలోనే ఆదివారం ఒక్కరోజే దాదాపు 42మంది మృతి చెందారు. ఒక్క వరంగల్‌లోనే అత్యధికంగా 20మంది మృతి చెందగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10మంది, కరీంనగర్‌లో 8 మంది, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృత్యువాతపడ్డారు. రాబోయే రోజుల్లో కూడా 43 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు హెచ్చరించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టగా, సాయంత్రం మాత్రం అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయని వివరించింది. ముఖ్యంగా నల్లగొండ, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసినట్టు తెలిపింది. కామారెడ్డి, మెదక్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వాన కురువగా, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురిసినట్టు పేర్కొన్నది.

# జిల్లాలో అనుమతి లేని పాఠశాలల, కళాశాలల పేర్లు బహిర్గతం చేయాలి

- గుర్తింపు లేని విద్యాసంస్థలకు అనుకూలంగా అధికారులు
- అనుమతి లేని విద్యాసంస్థల పై దాడులు చేస్తాం
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి రామరాపూ వెంకటేష్,మచ్చ రమేష్


**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 26,( చట్టం బ్యూరో)** : కరీంనగర్ జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలల,కళాశాలల పేర్లు బహిర్గతం చేయాలని, అనుమతి లేని పాఠశాలలకు కళాశాలలకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని, అనుమతి లేని అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ విద్యా సంస్థలపై దాడులు చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శి రామారావు వెంకటేష్, మచ్చ రమేష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు

జిల్లాలో ఏ పాఠశాలలకు,కళాశాలకు అనుమతులు ఉన్నావి ఏ పాఠశాలలకు, కళాశాలలకు అనుమతులు లేవో బహిర్గతం చేయాలని , అనుమతి ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని అడ్మిషన్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, ఇలా ఇంకా అనేక రకాల పేర్లతో నిబంధనలను మించి ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల తనిఖీ చేయకుండా ఫీజుల వివరాలు తెలుసుకోకుండా వారి మామూలకు కక్కుర్తి పడి వారి దోపిడీకి సహకరిస్తున్నారని, ఒక బ్రాంచ్ కి అనుమతి ఉంటే అనేక రకాల బ్రాంచులతో అనుమతులు లేకుండా నిర్వహణ చేస్తున్నారని, కరీంనగర్ జిల్లాలో అనుమతిలేని, ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయా విద్యాసంస్థల ముందు ఆందోళన నిర్వహించే ప్రత్యక్ష దాడులు చేస్తామని వెంకటేష్ ,రమేష్ హెచ్చరించారు



# ఘనంగా ఆత్మ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం.. హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

**బోయినిపల్లి మండలానికి చెందిన ఆరు గురికి ఆత్మ కమిటీలో చోటు**



**బోయిన్ పల్లి మండలం / మే 26,( చట్టం బ్యూరో)** : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన ఆరుగురు నాయకులకు ప్రతిష్టాత్మకమైన ఆత్మ (ఆూహీూ) కమిటీలో స్థానం దక్కింది. ఈ సందర్భంగా ఈరోజు నిర్వహించిన ఆత్మ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ హాజరయ్యారు.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సువీన్ యాదవ్ గారితో పాటు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ (ూవీజ) చైర్మన్ ఎల్లేష్ యాదవ్ , వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి , సర్పంచులు కనకయ్య,మోహన్ నాయికులు రమణ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం గారి ఆశీస్సులతో, పార్టీ కోసం నిరంతరం శ్రమించే నిబద్ధత గల కార్యకర్తలకు ఆత్మ కమిటీలో పదవులు దక్కడం హర్షణీయమన్నారు. నూతన సభ్యులు రైతులకు, ప్రభుత్వానికి నడుమ వారధిలా ఉంటూ వ్యవసాయ రంగ ప్రగతికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవులు పొందిన వారు మండల ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం



**భూధాన్ పోచంపల్లి ; మే 26 (చట్టం ప్రతినిధి) :** భూదాన్ పోచంపల్లి మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహం వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు మీసాల సైదులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ నాయకులు, మిల్లర్లు యాజమాన్యంతో కలిసి రైతులను ఇబ్బందులకు గురి చేశారని, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు కూడా మిల్లర్లతో కుమ్మక్కై అదే పరిస్థితిని కొనసాగిస్తున్నారని ఆరోపించారు.

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్‌లోడ్ కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, మిల్లర్లు రెండు కిలోలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. టీఆర్ఎస్ నాయకులు, మిల్లర్లు, కాంగ్రెస్ నాయకులు కలిసి రైతులను నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు గతంలో పదేళ్లు ధర్నాలు చేసినప్పటికీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా అదే తప్పులను పునరావృతం చేస్తున్నారని మీసాల సైదులు అన్నారు. ప్రకృతి కారణంగా ఏర్పడే యాసంగి, రబీ సీజన్లను మిల్లర్లు సాకుగా చూపించి తమ కజానాలను నింపుకుంటున్నారని విమర్శించారు. వాతావరణ మార్పుల వల్ల మిల్లర్లకు లాభం చేకూరుతుండగా రైతులు మాత్రం ఆర్థికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే వేగవంతంగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో మీసాల సుమన్, గూని శ్రీకాంత్ , సిపిఎం నాయకులు మంచాల మధు , చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా దీపానికి అండగా సమ్మి గౌడ్, యాసాని బాలారెడ్డి.

**సేవా స్ఫూర్తికి సలాం.. స్వరూప కుటుంబానికి భరోసా ఇచ్చిన ఫౌండేషన్ అధినేత.**

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న కోరుకొండపల్లి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త స్వరూపను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మి గౌడ్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న స్వరూప ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్వరూప భర్త నాగెల్లి వెంకన్న,పిల్లలు వంశితేజ,ఇంద్రతేజ,కుటుంబ సభ్యులు నాగెల్లి జనార్దన్ -- రమలను కలిసి ఓదార్పు పలికిన సమ్మి గౌడ్, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం అంటూ భరోసా ఇచ్చారు.ఆయన చూపిన మానవత్వానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎండనకా వాననకా సేవలు అందించే ఆశా వర్కర్లు నిజమైన ఆరోగ్య యోధులు ప్రతి ఇంటి ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ గర్భిణీలు,చిన్నారులు, వృద్ధులకు అంకితభావంతో సేవలందించే స్వరూపలాంటి కార్యకర్తలు సమాజానికి ఆదర్శం ఆమె త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాను అన్నారు. సామాజిక సేవలను తన బాధ్యతగా భావిస్తున్న సమ్మి గౌడ్ ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నారు.ఆర్థిక ఇబ్బందులు,అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం చేయడం,విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. అవసర సమయంలో ప్రజలకు తోడుగా నిలుస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు.ఆశ కార్యకర్త స్వరూప చేసిన సేవలను గ్రామస్తులు గుర్తు చేసుకుంటూ,ఆమె త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆమె పాత్ర చిరస్మరణీయమని పలువురు అభిప్రాయపడ్డారు.



# ప్రజలపై ప్రేమ ఉంటే పెట్రోల్ డీజిల్ పై వ్యాట్ తగ్గించండి

- రైతుల బాధలు సూచిస్తే విధులనుండి తొలగిస్తారా?
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.

**పెగడపల్లి, మే 26( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో బిజెపి అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో పెట్రోల్ డీజిల్ రేట్లు 100 రూపాయలలోపే ఉన్నాయని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్,పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి మర్రిపెల్లి సత్యమ్,మాట్లాడుతూ పచ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం సంక్షోభం కారణంగా చమురు ఉత్పత్తి చేసే దేశాలతో పాటు ఇతర దేశాలు కూడా 30% నుండి 40% వరకు చమురు ధరలు పెంచాయని కానీ భారతదేశంలో కేవలం 7.5% మాత్రమే పెరిగాయని కాంగ్రెస్ నాయకులు గుర్తెరగాలని అన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ,భారత ప్రజలపై భారం పడకుండా ఎక్సైజ్ పన్ను లక్ష కోట్ల రూపాయలు వరకు తగ్గించారని దానివల్ల జరిగే నష్టాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ పై విధిస్తున్న విలువ ఆధారిత పన్నును 39 రూపాయల నుండి పది రూపాయలు తగ్గించి తెలంగాణ ప్రజలపై ప్రేమను చాటుకోవాలని అన్నారు.ధర్నా సందర్భంగా అటుగా వెళుతున్న అద్దె బస్సు ఆర్టీసీ డ్రైవర్ అశోక్, రోహిణి కార్తె ప్రవేశించిందని రైతులు పండించిన పంటలు వడ్లు,మక్కలు కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పడిఉన్నాయని వర్షాలు పడితే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ధర్నాలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్, కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్,లకు సూచిస్తే జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులతో జగిత్యాల డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేయించి విధుల నుండి బహిష్కరించేలా చర్యలు తీసుకోవడం హేయమైన చర్య అని ప్రజాపాలన అంటే ప్రజలను హింసించడమేనా అని ప్రశ్నించారు. సస్పెండ్ చేసిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్, ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల డ్రైవర్ అశోక్,కు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు..



# డ్రైవర్ అశోక్‌ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

**కేసముద్రం మండల బీజేపీ శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్.**



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ నేతల ధర్నా వద్ద ముందు రైతుల నుంచి వడ్లు, మొక్కజొన్నలు కొనండి అని సాదాసీదాగా తనకు తెలిసిన వ్యక్తులను అడిగినందుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించడాన్ని కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా ఖండిస్తోంది.ఈ మేరకు కేసముద్రం మండల బీజేపీ శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ , మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్,మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరాచారి,మండల కోశాధికారి వేముల సతీష్ రెడ్డి లు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలకు కొట్టుకుపోతుంటే, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం రవాణాను వేగవంతం చేయాలని కోరడం ఏ రకంగా నేరమవుతుందని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి ఉండే కనీస వాక్ స్వాతంత్ర్యాన్ని కూడా కాలరాస్తూ కాంగ్రెస్ పార్టీ ధర్నాను విమర్శించాడనే నెపంతో ఒక గరీబ్ కార్మికుడి పొట్ట కొట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.

ధర్మాపురి కాంగ్రెస్ నాయకుల కంప్లైంట్ ఆధారంగా జగిత్యాల ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (ఆర్ ఎం) ఇంత వేగంగా రిమూవల్ లెటర్ జారీ చేయడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.రైతుల, కార్మికుల పక్షాన నిలబడేందుకు బీజేపీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.

అన్యాయానికి గురైన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒకవేళ యాజమాన్యం,ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో కార్మికులు, రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఉప్పునూతల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్, మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరాచారి,మండల కోశాధికారి వేముల సతీష్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటన లో హెచ్చరించారు.

-------------

# జూన్ 2,3న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు

- కూలి భూమి ఉపాధి రక్షణకై పోరాడాలి.
- ఉపాధి పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి.

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జూన్ 2 3 తేదీలలో కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య సంగం జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల వెంకన్న తెలిపారు మే 26న తాళ్ల పూసపల్లి గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయి వీటిని కొని తినలేని పరిస్థితులలో పేదలు ఉన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగడం లేదని వారన్నారు జిల్లా వ్యాప్తంగా ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అరులైన వాళ్లందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని తునికాకులకు 50 కట్టకు ఆరు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోనీరుటి జలంధర్, జల్లె జయరాజ్, మాద శ్రీనివాస్, తులసిమొగ్గ రాజశేఖర్, వెంకన్న, జాన్పాటి జ్యోతి, మయ్య అనూష పొన్నాల జ్యోతి, గొడుగు మునిత, కల్పనా, చిక్కుడు శ్రీనివాస్,పద్మ, బత్తుల లక్ష్మయ్య, తులసిమొగ్గ కవిత, మండల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు అంటే ప్రేమ శాంతి క్షమించే హృదయం

**బ్రదర్ డబ్ల్యూ సీ ఎం కిరణ్ పాల్.**

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** క్రీస్తు శాంతి మహోత్సవం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో హరిహర గార్డెన్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డబ్లు సీ ఎం,బ్రదర్ కిరణ్ పాల్,గుడివాడ పాల్గొని క్రైస్తవులకు క్రీస్తు శాంతి సందేశాంలో మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు అంటేనే, ప్రేమ శాంతి క్షమించే హృదయం, ఆయనను వెంబడించే ప్రతి ఒక్కరు సమాజంలో తోటి వారి పట్ల నీ ప్రేమను వ్యక్తపరచాలని నీ ద్వారా ఇతరులకు మేలు కలిగేలా మీ ప్రవర్తన ఉండాలని, క్రీస్తు సిలువ మరణం ప్రపంచానికి రక్షణ మార్గంగా మారిందని,ఆయన రక్తంలో పాపక్షమాపణ రక్షణ ఉందని ఉందని,అన్ని మతాల సంస్కృతిని గౌరవించాలని,

ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని పి జె ఎఫ్ మహబూబాద్ బ్రదర్ లివింగ్ వాటర్ నిర్వహించగా,జాన్ మహబూబ్ అధ్యక్షతన , కేమండల పాస్టర్ ఫెలోషిప్, సిజేఏసీ,పరలోక ప్రార్థన సాహసం,కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు వల్లందాస్ సుధాకర్,పిల్లి కుమారస్వామి,పరలోక ప్రార్థన సాహవాస అధ్యక్షులు బనిశెట్టి వెంకటేష్,ప్రభు జీవన్,రూబెన్ పాల్, ఇశ్రాయిల్,జోసెఫ్ సురేష్, పృధ్వీరాజ్, విక్టరీ పాల్,లాల్ సింగ్,పుల్లెంలో శ్రీధర్,జోసెఫ్, లాజరస్ గౌడ్, మోజెస్, రాజు,అన్ని డినామినేషన్ల చర్చిల విశ్వాసులు పాల్గొన్నారు.





# దేశవ్యాప్తంగా అజ్ఞాతంలో మరో 47 మంది మావోలు

- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కేవలం నలుగురే
- పోలీసులకు లొంగిన నరహరి,ధనమ్మ జంటకు చెక్కులు అందచేత
- గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి
- డిజిపి సివి ఆనంద్ పిలుపు



**హైదరాబాద్,మే26 :** మావోయిస్టు పార్టీలో నాలుగున్నర దశాబ్దాల పాటు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ పని చేశారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నరహరితోపాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టారు. మే 12వ తేదీన పోలీసుల ఎదుట నరహరి, ఆయన భార్య లొంగిపోయారు. వారిని ఈ రోజు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిద్దరికి రూ. 25 లక్షలు, రూ.20 లక్షలు చొప్పున డీజీపీ చెక్కులు అందజేశారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకి చెందిన వారు ముగ్గురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటి వరకు 822 మంది వ ా ఎో ం ు ు న ్ ్ట ల ు లొంగిపోయారని పేర్కొన్నారు. మొత్తం 334 ఆయుధాలతో వీరంతా తెలంగాణా పోలీసులు ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకి చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి ప్రాంతాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్న బాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా వారికి డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్‌తోపాటు సదుపాయాలు కల్పిస్తామని అజ్ఞాతంతో ఉన్న మావోయిస్టులకు డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. 2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిరంతరాయంగా చేపట్టిన కూంబింగ్ కారణంగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. ఇక ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు అందజేశారు. దీంతో దేశంలో దాదాపుగా మావోయిస్టు పార్టీ ప్రాబల్యం దాదాపుగా తగ్గిపోయింది.

## పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లకు “అగౌరవ”వేతనం

**సమ్మర్లో నో పే..నో వర్క్**



**కొడిమ్యాల, మే 26(చట్టం) :** తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ లో గత 15 ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 2 వేల మంది పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు(పీటీఐ)అతి తక్కువ అగౌరవ వేతనంతో వెట్టిచాకిరీ చేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్నారు. పేరుకు పార్ట్ టైం ఉద్యోగం అయినప్పటికీ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గత 15 ఏండ్లుగా పాఠశాల సమయ పాలన(9 నుండి 4.15 వరకు)పాటించడం జరుగుతుంది. మరో ముఖ్య విషయం వీరికి వేసవిలో నో పే..నో వర్క్ అనే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. సమగ్ర శిక్షలో అతి తక్కువ గౌరవవేతనం అంటే ఈ ఉద్యోగులదే, పేరుకు బోధకులు అయినా జీతం మాత్రం అగౌరవ వేతనమే. వీరిలో డిగ్రీలు, పీజీలు, బి.పి.ఎడ్, లాంగ్వేజ్ పండిత్ శిక్షణ పొంది ఆత్మగౌరవం చంపుకొంటూ విధులు నిర్వర్తిస్తున్న నిరుద్యోగులు ఉండడం గమనార్హం. కుటుంబ పోషణకు సరిపోని అగౌరవ వేతనంతో మరి ఈ ఉద్యోగులు ఎలా ఉద్యోగాలు చేస్తారనే విషయాన్ని..2012 సంవత్సరంలో ఈ ఉద్యోగాలు ఇచ్చిన అప్పటి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటే కాబట్టి ప్రస్తుత ప్రజాప్రతినిధులు, స్టేట్ ప్రాజెక్టు అధికారి వారి మనఃసాక్షితో ఈ ఉద్యోగుల భవిష్యత్తు గూర్చి ఒకసారీ ఆలోచించాలని కోరుతున్నారు.

## అల్లీపూర్ రైతు వేదికలో రైతు నేస్తం అవగాహన





**రాయికల్ మే 26 చట్టం :** మండలంలోని అల్లీపూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పంట అవశేషాల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.వరి,మొక్కజొన్న, కందులు, పసుపు తదితర పంటల అవశేషాలను కాల్చకుండా భూమిలో కలపడం వల్ల భూసారం పెరుగుతుందని, నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు తిరిగి భూమికి అందుతాయని తెలిపారు. దీంతో రసాయన ఎరువుల వినియోగాన్ని 30 శాతం వరకు తగ్గించుకోవచ్చని వివరించారు.భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే నాణ్యమైన విత్తనాల వినియోగం,నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, ఏఈఓ మత్తయ్య,సర్పంచ్ ఎంబారి గౌతమి,ఐపీఓ చైర్మన్ శంకర్, టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

**ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ ఆర్. విజయ**



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడి కేంద్రంలో కిశోర బాలికలకు, చిన్నారుల తల్లులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేయవద్దని, బాల్య వివాహాలు చేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే తమకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ గురించి సైతం వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఈ.రాజమణి,ఎస్. రమాదేవి, జె.లలిత, జె .పుష్పలీల, ఎస్.స్వర్ణలత, ఎస్.సుజాత, ఎన్.రేణుక తో పాటు తల్లులు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## వ్య(ర్థ)వసాయం



మట్టి వాసన..
నాశికకు..
ఇంపుగా సోకుతోంది..

ఎక్కడో..
మబ్బు మనసు విప్పి
చినుకై..నేలను
పలకరిస్తోంది..

తొలజరి..
జల్లులతో తడిసి..
నేల పులకరించింది

విత్తుకు జీవం పోసింది
ఏపుగా..ఎదిగి
పచ్చగా కనువిందు చేసింది.

స్వేదంతో సేద్యం చేసిన
రైతన్నలో..
ఆశలు పెంచింది.

కోత కొచ్చే..వేళ..
'కరువు ' మాటున మాటేసిన
మేఘం ..మూతి ముడుచుకొంది.

పంట లెండి..
కడుపు మండి
బడుగు రైతు గుండె ..

ఆత్మ 'హత్య ' చేసుకుంది..
పురుగుల మందు
సాక్షి గా..!

పట్టెడన్నం.. పెట్టి
పోషించిన
నేలమ్మ...

నిశ్శబ్దంగా..
రైతుని 'మింగింది '..!

వ్యవ సాయం..వ్యర్థ సాయం గా
మారి..రైతన్న ఉసురు తీసింది.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## అడవి బిడ్డల జీవనగీతం

## అడవి బిడ్డల జీవనగీతం.



"అడవే మా ఊరు – అడవే మా తల్లి
తరువులే మా దేవుళ్లు– గిరులే మా కల్పవల్లి
మారుతం మాట వినే –గుండెల జనం మేము
ప్రకృతి పాట పాడే –పల్లె గిరుజనులం మేము!

"వేటలోధైర్యం –పనిలో ఓర్పు
కష్టంలో చిరునవ్వు–సుఖంలో సౌమ్యత్వం
చెమటతోనే బ్రతుకు– సాగించే మా జాతి
పేదరికం లోను –గర్వం ఉన్న మా ఖ్యాతి!

"గోదావరి నీరు –మా కన్నీటి పాట
పర్వతాల నడుమ –మా ఆశల బాట
తినే తిండి తక్కువైన –మా తత్వం గొప్పది
మనసు శుద్ధి ఉండే –జీవితం మా సొత్తది !


"మొక్కకు మమకారం –మట్టికి సత్కారం
పక్షికి స్వేచ్ఛ –నదికి నివాళి నాదం
పండుగంటే నాట్యం –పాటంటే జీవం
గిరిజన గుండెల్లో –ధర్మమే దీపం.!

"అడవిని కాపాడే – ఆత్మబలం మాది
సంస్కృతి సొగసుల్ని – నిలిపే శక్తి మాది
ఎన్ని అవాంతరాలు ఎదురైన –వంగని వృక్షం మాది
ఆదివాసీ జీవితం –అమరమైన దీపం మాది!

రచన
బోడ నాగేశ్వరరావు
వికాస వేదిక సాహిత్య సంస్థ
ఉపాధ్యక్షుడు ఖమ్మం
చరవాణి : 9949370553

చట్టం సాహితీ లోకం 95814 19999

## నన్ను...



నన్ను...
పూలు ప్రలోభపెట్టాయి ---
పొదరిల్ల పొదువుల్లో పల్లకీ ఎక్కించి
పున్నమి వెలుగుల వీధుల్లో ఊరేగించాయి॥

నన్ను...
పరిమళాలు పసందుకొలిపాయి ---
పారిజాతపు పూవుల్లా పలకరించి
పలుకులలో పంచదార తీపులు కలిపాయి॥

నన్ను...
పడతులు ప్రేమలోకిదించారు ---
పలుకుల్లో పల్లవులై పలకరించి
పసిడి నవ్వులతో ప్రణయ గీతాలు పాడించారు॥

నన్ను...
పొంకాలు ప్రమోదపరచాయి ---
పొలిమేర గాలిలా విస్తరించి
పొయ్యిమీద పాలులా పొంగిపొర్లాయి॥

నన్ను...
ప్రభాకరుడు పొద్దుపొద్దునేలేపాడు ---
ప్రభాత కిరణాల పాన్పులో పడుకోబెట్టి
ప్రపంచమంతా ప్రకాశించమని ప్రేరేపించాడు॥

నన్ను...
పున్నమి జాబిలి పురికొలిపింది ---
పాలవెల్లి వెలుగులతో పాదాలపై పడిపోయి
పుడమిపై పయనానికి పూలబాటలు పరిపించింది॥


నన్ను...
ప్రకృతి పరవశపరచింది ---
పచ్చని పైరుల పలకరింపుల్లో
పక్షుల గానాలతో పరిమళ గీతాలు వినిపించింది॥

నన్ను...
పగటికలలు పెన్నును పట్టించాయి ---
పుటలపై పరవళ్ళు తొక్కే పదాలై
పరవశ హృదయాల్లో ప్రవాహాలయ్యాయి॥

నన్ను...
పదాలు పరుగులు తీయించాయి ---
పెళ్లి పందిరిలా పూలవాన కురిపించి
ప్రతి అక్షరాన్నీ ప్రాణంగా మార్చించాయి॥

నన్ను...
కవిత్వమే కట్టిపడేసింది ---
పలుకుల పల్లకీలో పరమానందం పంచి
పుడమి గుండెలో పరిమళించే పుష్పంగా నిలిపింది॥

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## ఆదిగురువు వేదవ్యాస మహర్షి



ఆషాఢ శుద్ధ పౌర్ణమిన జనించెను
ఆదిగురువు ద్వైపాయనుడు,
అష్టదశా పురాణములను అద్భుతముగ
రచించిన పరాశర సూనుడు!

పంచమ వేదము మహాభారతమును వ్రాసిన
పరమ భాగవతోత్తముడు,
బ్రహ్మసూత్రములలో ఉపనిషత్తుల
సారాంశమును క్రోడికరించిన
బాదరాయణుడు!

సకల జగతిని గాచు విష్ణు భగవానుని
అంశము సత్యరతుడు,
సప్త చిరంజీవులలో ఒకరైన సత్యవతీ
సుతుడు చిరస్మరణీయుడు!

వేదములను చక్కగ విభజన చేసిన
విద్వన్మఖ్యుడు కృష్ణ ద్వైపాయనుడు,
వినాయక భగవానునిచే భారతమును
వ్రాయించిన నునుమీనుమనుమడు!

మనశ్శాంతి నిచ్చెడి వేదవ్యాసుని మహోన్నత
రచన మహాభాగవతము,
మాత సత్యవతి వాక్కు రక్షణకై చేసెను భరత
వంశ వర్ధనము!

జనులకు పవిత్రమైన భగవద్గీత, విష్ణు
సహస్రనామములను అందించిన
మహనీయుడు,
సృష్టి రహస్యములను దర్శించిన అద్భుత
దార్శనికుడు!

అసాధారణ జననమును పొందిన
సద్యోజాతుడు దీవిపుట్టువు,
అభిజ్ఞానము తోడ గాంధారికి గర్భస్రావము
నుండి కాపాడిన విందువు!

సకల వేద విజ్ఞాన సాగరమును పొంగించిన
గంధవతీపట్టి,
సంస్కృత సాహిత్యము నందు భాసించిన శక్తి
పట్టిపట్టి!!

శిబాదరాయణుడు, సత్యరతుడు, నునుమీను
మనుమడు, దీవిపుట్టువు, గంధవతిపట్టి=
వ్యాసుడు
విందువు = మేధావి
పట్టిపట్టి = మనుమదురి

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి,
చెన్నై.

చట్టం సాహితీ లోకం 95814 19999

## నిందే నీ నైవేద్యమా?

నిందలతో బతికేస్తే నైతిక విలువలు తెలియని ఆధముడవిరా,
క్రూర పాపపు కూపానివిరా, విషపు చూపువి నీవు.
నీ నోట భేషజాలే గానీ భావం లేదురా,
నీ మాటలో పరుషమే గానీ ప్రేమ లవలేశమైన లేదురా.

ఎదుటివాడి వెన్నుపోటుకు కత్తి నూరుతావు,
వాడి పరువు తీయడమే నీకు పరమార్థమౌతుంది.
పరాయివాడిపై దుష్ప్రచారం చేయడమే పని,
పుకార్ల పుట్టల్లో పొర్లాడడమే నీ నిత్య ఆచారం.

పాడిందే పాడరా పాచిపండ్ల దాసరి అన్నట్టు,
ఒకే నింద, ఒకే అబద్ధం, కవ్వించే విషపు నవ్వులు.
నిత్యం ఎదుటివాడి మీద రాళ్లు వేయడమే ధ్యాస,
నీ నోటికి వేరే పాటే రాదా? గుణం గుడిసెటిది.

ఇదేనా నీ జీవన శైలి? చెదలు పట్టిన దుర్మార్గ బుద్ధికి ఇదేనా నీ మార్గం?
నీ నీడను చూసి నువ్వే జడిసే రోజు వస్తుంది,
నీ నాలుకే నిన్ను దహించే కాలం తప్పకుండా వస్తుంది.
నీ నోటి నుంచి రాలే ప్రతి నిందా నీ నెత్తిన పడే
నిప్పుల వర్షమేనని మరువకు, కాలం ఎవరినీ ఊపెచెంచదు.

ఎదుటివాడిని కూల్చి నువ్వు ఎదగలేవురా,
బురద చల్లి నీ బట్టలు తెల్లబడవురా అజ్ఞాని.
భేషజాలు వదిలి మనసు విప్పి చూడు,
పరుషం మాని పరుల కష్టం అర్థం చేసుకో.

నిందలు ఆపి నిజం మాట్లాడు, నీతిని నమ్ము,
దుష్ప్రచారం మాని ధర్మం వైపు అడుగు వేయి.
నిందలతో నీ పేరే కలుషితమవుతుంది చివరికి,
నిందే నీ నైవేద్యమైతే నరకమే నీ నివాసం!

పరులను నిందించి బతికేవాడి ఆత్మగౌరవం శూన్యం,
జీవం లేని ప్రాణంగా, పీనుగులా మిగిలిపోతావా?

రచన: ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు, చిత్తూరు జిల్లా
చరవాణి: 9963288544



చట్టం సాహితీ లోకం 95814 19999

## సత్యమేవ జయతే!




ఈ ప్రపంచంలో సత్యాన్ని మించిన
ధర్మం మరొకటి లేదు
వేద కాలం నుండి సత్యానికి
విశిష్టమైన స్థానం ఉన్నది
సత్యం పలికితే పుణ్యం లభిస్తుంది
అబద్దాలాడితే పాపం సంభవిస్తుంది
ధర్మం, సత్యం, అహింస
నీతి, నిజాయితీ మీదనే
సకల చరాచర సృష్టి మయమైన
ఈ లోకం మొత్తం ఆధారపడి ఉన్నది
ఈ సమాజం అనేది
సత్యవంతులను ఎంత గౌరవిస్తుందో
అదే సమాజం అబద్దాలాడే వారిని
అంతే హీనంగా చూస్తుంది
న్యాయస్థానాల్లో సాక్ష్యం చెప్పేటప్పుడు
భగవద్గీత మీద చెయ్యి పెట్టి
ఆ దేవుని మీద ప్రమాణం చేసి
నిజం చెప్పమంటారు కదా!
దీని బట్టి చూస్తే ధర్మ దేవత
కొలువుండే న్యాయస్థానంలో
సత్యానికి ఎంత ప్రాధాన్యత
ఉందో స్పష్టంగా తెలుస్తుంది.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

చట్టం సాహితీ లోకం 95814 19999

## వ్యక్తిగతం



సమాజ హితమే కదా అందరి వ్యక్తిగతం
సత్సంస్కారం మన పూర్వీకుల మనోగతం
గతం నుండి చూడు తెలుస్తుంది ఈ నిజం
ప్రతి వారికి కేవలం ఇంటిలోనే వ్యక్తిగతం

నా కుటుంబం అన్నది ఒక సమూహం
నా సోదరులు కుటుంబ సముదాయం
నా తల్లిదండ్రులు బంధాల సమాహారం
నా భార్య బిడ్డలు అన్నదొకటే వ్యక్తిగతం

నీరు సేవించు అది జీవనానికి అవసరం
ఒక్క చుక్క వృథా చేస్తే అందరికీ అనర్థం
ఇంధనం పొదుపుగా వాడటం మన ధర్మం
దీనిని వృథా చేస్తే మోస్తారు అందరూ భారం

ఒక్కరు మోసపోయినా అది అందరికీ నష్టం
ఒక్కరికి కరోనా సోకినా అది అందరికీ కష్టం
అయినా జనులకు తెలియకుంది వ్యక్తిగతం
శాంతితో ఐక్యంగా జీవించటమే సహేతుకం

వ్యక్తిగతం అంటే అది బాధ్యతరాహిత్యం
గతంలో మంచిని తీసుకోవాలి ఇదే హితం
వ్యక్తిగతం అన్న వారిని నివారించు తక్షణం
లేకుంటే మోసకారులవుతారు అనుక్షణం.

రచన బిటవరం శ్రీమన్నారాయణ
ఎలుకూర్తి హవేలీ వరంగల్.

చట్టం సాహితీ లోకం 95814 19999

## వృక్షజాడ

(ఆటవెలది పద్యాలు)



1.మఱ్ఱి చెట్టు

బుద్ధి బలములిచ్చు భూరుహంబిదిగాదె!
వేరు, చివురు, పాలు విమలగతిన
విత్తు చిన్నదైన విపులమై వ్యాపించు
మఱ్ఱి చెట్టు నీడమహికి తోడు!

2.ఉసిరిక చెట్టు

ఉప్పు చవియె దప్ప యుసిరినందుండెరా
పంచ రుచుల శక్తి ప్రాకటముగ
తరువు మూల మెల్ల నరుల కారోగ్యమే
ఉసిరి ఉన్న పల్లె యూరడిల్లు!

3. వేప చెట్టు

విమలమైన గాడ్పు! వేప నీడయె తీర్పు!
మన యుగాది సుమము! మనకు వరము!
ఆకు, విరులు, బెరడు నారోగ్య మిచ్చును
అమ్మవారి నెలవు ఆంధ్ర తరువు!

4.మారేడు చెట్టు

మహికి శక్తి ,భక్తి మారేడు వృక్షమే
ఫలము, పత్రి, వేరు పావనంబె
శివుని పూజలందు శీర్షాన వెలుగొందు
బిల్వదళము దేహ పీడలణచు!

5.రావి చెట్టు
మూడుమూర్తులుండు ముజ్జగాల వరము
చెట్టు మూల మెల్ల సిద్ధగుణమె
భువికినౌషధంబు బుధుల జ్ఞానోదయమ్
రావి శక్తినెఱిగి రశ్మి గాంచు!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
స్కూల్ అసిస్టెంట్ తెలుగు
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా
9703483648

చట్టం సాహితీ లోకం 95814 19999

## పదవీ కాంక్ష లేనోళ్ళు ప్రజా దేవుళ్ళు!

ప్రజలతో మమేకమై
అనునిత్యం సమస్యలపై
ఆలోచిస్తూ పరిష్కరించే
అతిధులే ప్రజా దేవుళ్ళు!

పదవీకాంక్ష వీడినవారై
సమాజానికి వెన్నుదండై
అణగారిన ఆప్తులవైపున
అండదండలే ప్రజా దేవుళ్ళు!

మోసలతో వేషాలేస్తూ
మాటిమాటికి మభ్యపెడుతు
మానవత్వం మరిచిపోయి
మసకబారే ప్రజా కంతకులు!

స్వార్థాన్ని ఇంటిపేరుగా
అత్యాశని మదిలొపెంచి
మాయలతో మందినిముంచే
ముష్కరులే నేటి ప్రతినిధులు!

మనిషికుండే వ్యసనాలను
గుర్తించి లోబర్చుకొని
డబ్బుతో ఓటుని కొని
పదవిపొందె నేటి నాయకులు!

ఐదేళ్లకు వచ్చేవాళ్ళు కారు
ప్రగతిచూపే ప్రజా దేవుళ్ళు
ప్రజల బాధలను తమవిగా
భావించే భాద్యులే ప్రజా దేవుళ్ళు!

డా:ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా.









# ముదిరిన డాన్-3 వివాదం

## రణ్‌వీర్‌పై సినీ ఎంప్లాయిస్ నిషేధం

'ధురంధర్' రెండు భాగాలతో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుని కొన్ని రోజులుగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు రణ్‌వీర్. ఇప్పుడు ఆయన మరోసారి వార్తల్లో నిలిచారు. కొన్ని రోజులుగా చర్చనీయాంశమైన 'డాన్ 3' వివాదం ఇప్పుడు ముదిరింది. ఏకంగా ఈ అగ్ర హీరోపై బ్యాన్ విధించే పరిస్థితికి వచ్చింది. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ తర్వాత డాన్ పాత్రను పోషించాల్సిన రణ్‌వీర్‌పై 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) మూడేళ్ల పాటు నిషేధం విధించింది. దీంతో ఆయన హాట్ టాపిక్‌గా మారారు. 2023లో ఫర్హాన్ అక్తర్ ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్ హీరోగా 'డాన్ 3'ని అధికారికంగా ప్రకటించింది. అప్పుడే ప్రమోషనల్ వీడియోను విడుదల చేసి పెద్ద సంచలనం సృష్టించింది. అయితే సినిమా తీయడంలో కొంత ఆలస్యం కావడం.. స్క్రిప్ట్‌లో సమస్యలు తలెత్తడంతో రణ్‌వీర్ ఈ చిత్రం నుంచి వైదొలిగినట్లు వార్తలు వచ్చాయి. రణ్‌వీర్ తన డాన్ పాత్రను మరింత డార్క్, హింసాత్మకంగా చూపించాలని కోరుకున్నట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఫర్హాన్ అక్తర్ పాత్రను మార్చడానికి నిరాకరించడంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. షూటింగ్ షెడ్యూల్ ఆలస్యం కావడంతో రణ్‌వీర్ అసహనం వ్యక్తంచేస్తూ ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగినట్లు బాలీవుడ్ కథనాలు పేర్కొన్నాయి. 'డాన్ 3' నుంచి తాను వైదొలిగిన తర్వాత దర్శకుడు ఫర్హాన్ అక్తర్‌కు రణ్‌వీర్ రూ.10కోట్లు ఆఫర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అలాగే తన తదుపరి చిత్రం 'ప్రళయ్'లో అక్తర్ నిర్మాణసంస్థకు వాటా ఇవ్వడానికి కూడా ఈ హీరో అంగీకరించారని టాక్ వినిపించింది. అయితే దీనిపై ఎవరూ అధికారికంగా స్పందించలేదు. ఒకవైపు ఈ వార్తలు వస్తోన్న తరుణంలోనే ఈ వివాదంపై ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్‌పై రూ.45 కోట్ల నష్టపరిహారం కోరుతూ లీగల్ నోటీసు జారీ చేసింది. దీంతో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) రణ్‌వీర్‌పై మూడేళ్లు నిషేధం విధించింది. రణ్‌వీర్ చర్చలకు సహకరించలేదని, నిర్మాతలు నష్టపోయిన రూ.45 కోట్ల ప్రీ ప్రొడక్షన్ నష్టపరిహారం విషయంలో నిర్మాణ సంస్థతో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకునే వరకు ఆయనతో కలిసి పనిచేయవద్దని పరిశ్రమని ఆదేశిస్తూ 'ఎఫ్‌డబ్ల్యూఐసీఈ' ప్రకటన జారీ చేసింది. సినిమాలు కీలక దశలో ఉన్నప్పుడు సీనియర్‌లు, స్టార్‌లు ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలగడం వినోద పరిశ్రమ స్థిరత్వానికి.. పని వాతావరణానికి తీవ్ర ముప్పును కలిగిస్తుందని ఎఫ్‌డబ్ల్యూఐసీఈ పేర్కొంది. అయితే, ఇది ప్రభుత్వం విధించిన నిషేధం కాకపోవడంతో రణ్‌వీర్‌పై పెద్దగా ప్రభావం పడదని సినీవర్గాలు భావిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై రణ్‌వీర్ టీమ్ స్పందించింది. 'ఆయన తన వృత్తిని ఎంతో గౌరవిస్తారు. 'డాన్ 3' విషయంలో జరుగుతోన్న పరిణామాలపై ఆయన స్పందించకపోవడానికి కారణం ఇదే. ఊహాగానాలకు ఆజ్యం పోయడం ఆయనకు ఇష్టం లేదు' అని టీమ్ పేర్కొంది. డాన్ 3లో భాగమైన ప్రతిఒక్కరినీ ఆయన ఎంతో గౌరవిస్తారని తెలిపింది. ఈ బ్యాన్ ఆయన భవిష్యత్ ప్రాజెక్టులపై ఎంత ప్రభావం చూపుతుందనేది ఆసక్తిగా మారింది.

# సీఎం విజయ్‌తో లోకేశ్ కనగరాజ్ భేటీ

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తమిళగ వెట్రి కళగం అధినేత, దళపతి విజయ్‌ను ప్రముఖ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్‌కు ఆయన స్వయంగా కలిసి తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ్‌తో దిగిన ఫొటోను షేర్ చేసిన లోకేష్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ అన్నా నీకు శుభాకాంక్షలు అంటూ లోకేష్ రాసుకోచ్చాడు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'మాస్టర్', 'లియో' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌లుగా నిలిచిన సంగతి తెలిసిందే. కేవలం దర్శకుడిగానే కాకుండా విజయ్‌తో లోకేష్‌కు ఎంతో కాలంగా మంచి ఆత్మీయ అనుబంధం ఉంది.



# విశ్వంభర విడుదల తేదీపై అస్పష్టత

## మెగా ఫ్యాన్స్‌లో గందరగోళం

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. మెగాస్టార్ అభిమానులను ఎక్కువగా కలవరపెడుతున్న విషయం మాత్రం 'విశ్వంభర' మూవీ గురించే. ఎందుకంటే ఈ ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే ప్రారంభమై, షూటింగ్ కూడా పూర్తయిన దశకు చేరుకున్నప్పటికీ.. ఇప్పటివరకు విడుదల తేదీపై స్పష్టత రాకపోవడం అభిమానుల్లో అనుమానాలు పెంచుతోంది. దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న 'విశ్వంభర' మెగాస్టార్ కెరీర్‌లో అత్యంత భారీ ఫాంటసీ చిత్రాల్లో ఒకటిగా రూపొందుతోంది. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాండియర్ సెట్స్, భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, సినిమా రిలీజ్ విషయంలో మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. మొదట ఈ సినిమాను సమ్మర్ రిలీజ్‌గా తీసుకురానున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఆ ప్లాన్ అమలు అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. సినిమా నుంచి పెద్దగా అప్‌డేట్లు కూడా లేకపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'విశ్వంభర' ఆలస్యానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని టాక్ వినిపిస్తోంది. ఫాంటసీ జానర్ కావడంతో సినిమాకు భారీ స్థాయిలో అవసరం పడుతోంది. ముఖ్యంగా ఫాంటసీ జానర్‌లో వస్తున్న 'విశ్వంభర' పై మొదటి నుంచే ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కానీ వరుసగా కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతుండటం, 'విశ్వంభర'పై మాత్రం నిశ్శబ్దం కొనసాగడం ఫ్యాన్స్‌లో కొంత అసంతృప్తి పెంచుతోంది.




# చెన్నై లవ్‌స్టోరీ నుంచి నిను వదలనే ..సెకండ్ సింగిల్ విడుదల



నిమిషమైనా నిను వదలనే.. అంటూ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ క్రియేట్ చేశారు మణిశర్మ. కిరణ్ అబ్బవరం ప్రధానపాత్రలో రవి నంబూరి దర్శకత్వంలో రానున్న చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. తాజాగా ఈసినిమా నుంచి సెకండ్ సింగిల్‌ను టీమ్ విడుదల చేసింది. 'నను నేను వదిలినా.. నిను వదలనే..' అంటూ సాగే లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. జావెద్ అలీ తన గాత్రంతో మరోస్థాయికి తీసుకెళ్లారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్న ఈ పాటను తీర్చిదిద్దారు. తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న యువ నటి శ్రీ గౌరి ప్రియ. వరుసగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన 'వదలనే' పాట లాంచ్ ఈవెంట్‌లో శ్రీ గౌరి ప్రియ చేసిన వ్యాఖ్యలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. ఈ పాటలోని లిరిక్స్‌ను ఎవరికి అంకితం చేస్తారని ప్రశ్నించగా, శ్రీ గౌరి ప్రియ సమాధానం ఇస్తూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైంది. నిజంగా చెప్పాలంటే మా అమ్మ నన్ను
వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు, నాకు తెలుసు. ఈ పాటలోని లైన్స్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను' అని చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు నిశ్శబ్దంగా మారిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో




వేగంగా వైరల్ అవుతోంది. మూడేళ్ల క్రితం శ్రీ గౌరి ప్రియ తల్లి వసుంధర క్యాన్సర్ కారణంగా మరణించారు. తల్లితో తనకు చాలా ఆత్మీయ అనుబంధం ఉండేదని గౌరి ప్రియ పలు సందర్భాల్లో వెల్లడించింది. ఆమెను కేవలం తల్లిగానే కాకుండా ఒక మంచి స్నేహితురాలిగా భావించేదని చెప్పింది. తల్లి మరణంతో కొంతకాలం తీవ్ర మానసిక వేదనకు గురైన ఆమె, ఆ తర్వాత మళ్లీ తన కెరీర్‌పై దృష్టి పెట్టింది. హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత దర్శకుడు మణిశర్మ స్వరాలు అందిస్తున్నారు.

# బుచ్చిబాబు కోసం పెద్దిలో నటించా: దివ్యేందు

'పెద్ది' డైరెక్టర్ బుచ్చిబాబుపై ప్రశంసలు కురిపించారు బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ. ఆయన కోసమైనా 'పెద్ది' చేయాలని అనుకున్నట్లు చెప్పారు. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన చిత్రం 'పెద్ది'. ఇందులో దివ్యేందు శర్మ కీలక పాత్రలో నటించారు. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచారంలో భాగంగా దివ్యేందు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఈ సినిమా అంగీకరించడానికి కారణం వెల్లడించారు. తాను ఉత్తరాఖండ్‌లో షూటింగ్‌లో ఉన్నప్పుడు ఈ చిత్ర బృందం నుంచి ఫోన్ వచ్చింది. వీలున్నప్పుడు వస్తాను అని చెప్పా. తర్వాత 'మిమ్మల్ని కలవాలి' అని బుచ్చిబాబు చాలా మెసేజ్‌లు పెట్టారు. దీంతో నేను ఆ షూట్ మధ్యలోనే ఆపేసి ఎంతోసేపు ప్రయాణించి చాలా కష్టపడి అక్కడినుంచి ఇక్కడికి వచ్చాను. బుచ్చిబాబును చూసి ఆశ్చర్యపోయాను. ఎంతో ప్రేమతో వ్యవహరించారు. కళకు ఎంత గౌరవం ఇస్తారో చూశాను. నా పాత్రను వివరించేటప్పుడే నిర్ణయించుకున్నా. ఈ సినిమా ఎలా ఉన్నా బుచ్చిబాబు కోసం చేయాలి అని. వెంటనే ఓకే



చేశా. ఆయన నన్ను అంత ప్రభావితం చేశారు' అని దివ్యేందు తెలిపారు. ఇక పెద్ది కథ గురించి మాట్లాడుతూ..'స్టోరీ చూసి షాక్ అయ్యాను. ఎంత గొప్పగా రాశారో అనుకున్నా. ఎన్నో ట్విస్ట్‌లు, గొప్ప గొప్ప పాత్రలు ఉన్నాయి. గుర్తింపు కోసం ఎంత యుద్ధమైనా చేయొచ్చని ఈ సినిమా చూశాక అర్థం అవుతుంది. 'పెద్ది' తన గుర్తింపు కోసం ఎంతో పోరాడతాడు. ఆ అంశం నాకు చాలా నచ్చిందని చెప్పారు.

----------------

# చాముండేశ్వరి ఆలయం సందర్శించిన రణ్‌వీర్

ఓ అవార్డుల వేడుకలో బాలీవుడ్ రణ్‌వీర్ సింగ్ 'కాంతార'లోని పంజుర్లి హావభావాలను ప్రదర్శించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇప్పటికే పశ్చాతాపం వ్యక్తం చేసిన ఆయన.. తాజాగా మైసూరులోని చాముండేశ్వరి దేవి ఆలయాన్ని మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. 'డాన్ 3' విషయంలో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంఎ÷-లాయిాస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) తనపై బ్యాన్ విధించిన మరుసటి రోజు రణ్‌వీర్ ఈ ఆలయాన్ని సందర్శించడం గమనార్హం.





# చట్టం స్పోర్ట్స్

# సీఎస్కే జట్టులోకి హార్దిక్ పాండ్యా?

ఐపీఎల్ 2026 సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రదర్శన ఘోరంగా నిరాశపరిచింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టు ఈ సీజన్ లీగ్ దశలో నిలకడైన ఆటతీరును ప్రదర్శించలేకపోయింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో కూడా ఓడిపోవడంతో ముంబై జట్టు ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పరిమితమైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు కూడా ఈ సీజన్ ఓ పీడకలలా సాగింది. ఒకవైపు గాయాలు మరోవైపు పేలవమైన ఫామ్‌తో హార్దిక్ పాండ్యా తీవ్రంగా సతమతమయ్యాడు. ఈ సీజన్ ముగిసిన తర్వాత హార్దిక్‌ను ముంబై జట్టు ట్రేడింగ్ ద్వారా వేరే జట్టుకు పంపించబోతోందనే వార్తలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హార్దిక్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ఫోటో నెటిజన్లలో తీవ్ర చర్చకు దారితీసింది.హార్దిక్ పాండ్యా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఇంట్రెస్టింగ్ ఫోటోను పంచుకున్నాడు. ఆ ఫోటోలో ఒక లాప్‌టాప్, ఒక నోట్‌బుక్, ఒక పెన్ , హార్దిక్ మొబైల్ ఫోన్ ఉన్నాయి. అయితే ఈ ఫోటోలో క్రికెట్ అభిమానుల కళ్లు నేరుగా హార్దిక్ మొబైల్ స్క్రీన్‌పై పడ్డాయి. ఆ ఫోన్ డిస్‌ప్లేపై సమయం “07:07” అని చూపిస్తోంది. ఈ నంబర్‌ను చూడటమే ఆలస్యం.. సోషల్ మీడియా యూజర్లు దీనికి టీమిండియా లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనీతో లింక్ పెట్టడం ప్రారంభించారు. క్రికెట్ ప్రపంచంలో ‘7’ అనే నంబర్ ధోనీ జెర్సీ నంబర్‌గా ఎంతటి గుర్తింపు తెచ్చుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సోషల్ మీడియా 7 నంబర్ అనగానే ‘తలా ఫర్ ఏ రీజన్” ట్రెండ్ ఎంతలా వైరల్ అవుతుందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు హార్దిక్ ఫోన్‌లో సరిగ్గా 7 గంటల 7 నిమిషాలు ఉన్నప్పుడు స్క్రీన్‌షాట్ తీసి పోస్ట్ చేయడంతో.. ఇదంతా ధోనీ కోసమేనని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. పైగా వచ్చే సీజన్‌లో హార్దిక్ పాండ్యా ముంబైని వీడి, ధోనీ మెంటార్‌గా ఉన్న సీఎస్కే(చెన్నై సూపర్ కింగ్స్) జట్టులోకి మారబోతున్నాడనే హింట్ ఇవ్వడానికే ఈ పోస్ట్ పెట్టాడంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ చర్చలపై హార్దిక్ కానీ, ముంబై యాజమాన్యం కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. మరోవైపు ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ ఈ సీజన్ వైఫల్యంపై స్పందిస్తూ.. హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. “ప్రస్తుతం జట్టు ప్రదర్శనపై పోస్టుమార్టమ్ చేయడానికి ఇది సరైన సమయం కాదు. ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకున్నా అది భావోద్వేగాలతో కూడుకున్నది అవుతుంది. ఎక్కడ తప్పు జరిగిందో ప్రశాంతంగా కూర్చుని ఆలోచించడానికి ప్రతి ఒక్కరికీ కొంత సమయం, స్పేస్



కావాలి. అప్పుడే మేనేజ్మెంట్ పరంగా సరైన నిర్ణయాలు తీసుకోగలం. అంతేకానీ ఇప్పుడే హడావిడిగా హార్దిక్ భవిష్యత్తు గురించి మాట్లాడటం బాధ్యతారాహిత్యం అవుతుంది” అని కీరన్ పొలార్డ్ పేర్కొన్నాడు.

# పంజాబ్ యంగ్ ప్లేయర్లపై యువీ ఫైర్!



2026 ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అనూహ్య రీతిలో నిష్క్రమించింది. తొలి ఏడు మ్యాచ్‌ల్లో ఓటమి ఎరుగని ఆ జట్టు, సెకండ్ హాఫ్‌లో ఘోర ప్రదర్శనతో వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఓడింది. ఎట్టకేలకు చివరి లీగ్ మ్యాచ్ నెగ్గినా ప్లేఆఫ్స్ చేరకుండానే ఇంటిబాట పట్టింది. దీంతో ఆ జట్టు వివాదాల్లో నిలిచింది. ప్లేయర్లపై, ఫ్రాంచైజీపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో లీగ్ స్టేజ్ ముగిసిన తర్వాత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ పంజాబ్ యువ ఆటగాళ్లపై చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. జట్టుకు చెందిన పలువురు ఆటగాళ్లను ‘చెప్పులతో కొట్టే సమయం వచ్చింది’ అని అన్నాడు. ఈ సీజన్‌లో పంజాబ్ తమ చివరి మ్యాచ్ లఖ్?నవూతో ఆడింది. ఈ మ్యాచ్ అనంతరం పంజాబ్ కింగ్స్ ఆటగాడు హర్‌ప్రీత్ బ్రార్ తన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. ఆ పోస్ట్‌లో హర్‌ప్రీత్‌కు ఇరువైపులా బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, ఓపెనింగ్ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్య కూడా కూర్చొని ఉన్నారు. ఈ పోస్టులో అతడు అర్ష్‌దీప్ సింగ్‌ను ‘బ్లాగర్’ అని, ప్రియాంశ్ ఆర్యను ‘స్లాగర్’ అని హర్‌ప్రీత్ సంబోధించాడు. ఈ పోస్ట్‌కు యువీ స్పందించాడు. “మీ అందరినీ చెప్పు దెబ్బలు కొట్టాల్సిన సమయం వచ్చింది” అని కామెంట్ రాసుకొచ్చాడు. దీంతో ఇది వైరల్‌గా మారింది. వాస్తవానికి అర్ష్‌దీప్, అభిషేక్ శర్మ, ప్రియాంశ్ ఆర్య హర్?ప్రీత్ బ్రార్‌లాంటి యువ క్రికెటర్లు యువరాజ్?ను గురువుగా భావిస్తారు. వాళ్లకు యువీ శిక్షణ కూడా ఇచ్చాడు. ఈ సీజన్ ప్రారంభానికి ముందు కూడా యువరాజ్ సింగ్ పంజాబ్ జట్టుకు చెందిన ఈ ఆటగాళ్లకు శిక్షణ ఇచ్చాడు. ఈ కారణంగానే యువ ఆటగాళ్లు కూడా యువరాజ్? పట్ల ఎంతో గౌరవంగా ఉంటారు. అందుకే తన శిష్యులు చేసే తప్పుల పట్ల యువరాజ్ సింగ్ తరచుగా బహిరంగంగానే తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వాళ్లపై ఉన్న చనువుతో యువీ అలా అన్నాడన్నమాట!వాస్తవానికి ఈ సీజన్‌లో అర్ష్‌దీప్ సింగ్‌పై పంజాబ్ భారీ అంచనాలు పెట్టుకుంది. కానీ అతడి నుంచి ఆశించిన స్థాయిలో ప్రదర్శన రాలేదు. మొత్తం 14 మ్యాచ్‌లలో అతడు 14 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. పైగా 10.20 ఎకానమీ రేటుతో పరుగులు ఇచ్చాడు. మరోవైపు హర్‌ప్రీత్ బ్రార్‌కు కేవలం 2 మ్యాచ్‌ల్లోనే ఆడే అవకాశం వచ్చింది. ఆ రెండు మ్యాచ్?ల్లోనూ అతడు పెద్దగా ఆకట్టుకోలేదు. 2 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ప్రియాంశ్ ఆర్య వీళ్లిద్దరి కంటే కాస్త బెటర్‌గా ఆడాడు. అతడు ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 364 పరుగులు సాధించాడు. స్ట్రైక్ రేట్ 200 ఉండడం విశేషం. కానీ, టోర్నమెంట్ చివరి దశకు వచ్చేసరికి అతడు కూడా ఫామ్ కోల్పోయాడు. ఇది పంజాబ్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. అయితే పేసర్ అర్ష్‌దీప్ సింగ్ తనకు ఖాళీ టైమ్ దొరికినప్పుడు ఇన్‌స్టా రీల్స్ చేస్తుంటాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో సరదా సంఘటనల్ని వీడియో తీసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తుంటాడు. ఈ క్రమంలోనే రీసెంట్‌గా ముంబయి ఇండియన్స్ ప్లేయర్ తిలక్ వర్మను ‘అంధేరా’ అనే పదంతో సంభోదించడం కాంట్రవర్సీ అయ్యింది. ఇక తాజాగా హర్‌ప్రీత్ పోస్టు పెట్టడంతో యూవీ స్పందించాడు. వాళ్లు ఆట కంటే ఎక్కువగా సోషల్ మీడియాపై దృష్టి పెడుతున్నారన్న కోణంలో యువీ అంత ఘాటుగా స్పందించి ఉంటాడని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు!




# పాటిదార్ ధనాదన్ స్కోరు

### 33 బంతుల్లో 93 పరుగులు


### 254 పరుగులు చేసిన రాయల్ ఛాలెంజర్స్

ధర్మశాల,మే26(ఆర్ఎన్ఎ): ఐపీఎల్ 2026 క్వాలిఫయర్-1లో భాగంగా మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ తలపడ్డాయి. ధర్మశాల వేదికగా జరుగుతోన్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసింది. ఆర్సీబీ బ్యాటర్లలో రజత్ పాటిదార్(33 బంతుల్లో 93 పరుగులు) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. రజత్ పాటిదార్ గుజరాత్ బౌలర్లను ఊచకోత కోశాడు. కోహ్లీ (25 బంతుల్లో 43 పరుగులు), కృనాల్ పాండ్య(28 బంతుల్లో 43 పరుగులు) దేవ్‌దత్ పడిక్కల్ (19 బంతుల్లో 30 పరుగులు) రాణించారు. చివర్లో జితేశ్ శర్మ(5 బంతుల్లో 15 పరుగులు) దూకుడుగా ఆడాడు. ఇక గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో రబాడా రెండు, జాసన్ హోల్డర్ చెరో రెండు వికెట్లు సాధించారు. ప్రసిద్ధ్ కృష్ణ ఒక వికెట్ పడగొట్టాడు. మొత్తంగా గుజరాత్ టైటాన్స్ ముందు ఆర్సీబీ 255 పరుగుల భారీ టా÷-గ్గ÷ట్‌ను నిర్దేశిరచింది. తొలి ఓవర్‌లో తొలి బంతికే ఫోర్‌తో వెంకటేశ్ అయ్యర్ ఖాతా తెరిచాడు. ఒకే ఓవర్‌లో మూడు ఫోర్లు బాదాడు. 1.6 ఓవర్‌లో రబాడ బౌలింగ్‌లో గిల్‌కు చిక్కి పెవిలియన్ బాట పట్టాడు. స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను కొనసాగించాడు. 43 పరుగులు సాధించి.. ఐపీఎల్‌లో వరుసగా నాలుగు సీజన్లలో 600కుపైగా రన్స్ చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. కోహ్లీ (43), పాటిదార్ (30)లను హోల్డర్ ఒకే ఓవర్ (9వ)లో ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన కృనాల్, రజత్ పాటీదార్.. ఇద్దరూ దూకుడుగా ఆడారు. ముఖ్యంగా పాటీదార్.. సిక్సులు, ఫోర్లతో విధ్వంసం సృష్టించాడు. 13.3 ఓవర్‌లో క్యాచ్ అవుట్ నుంచి బయటపడ్డ అతడు.. మరింత వేగం పెంచాడు. 16వ ఓవర్‌లో రషీద్ ఖాన్ బౌలింగ్‌లో మూడు సిక్సులు బాదాడు. 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సిరాజ్ 19వ ఓవర్‌లో 21, ప్రసిద్ధ్ కృష్ణ 20వ ఓవర్‌లో 19 పరుగులు ఇచ్చారు.

----




# అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఊహించని పరిణామం!?



భారత క్రికెట్ జట్టు యువ పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జరిగిన ఒక ఊహించని పరిణామం ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైదానంలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అభిమానులను అలరించే ఈ స్పీడ్‌స్టర్, తాజాగా తన ఖాతా నుంచి ఏకంగా 200కు పైగా పోస్టులను తొలగించి అందరికీ పెద్ద షాక్ ఇచ్చాడు. క్రికెట్ ప్రపంచంలో అర్ష్‌దీప్ సింగ్ ఆటతీరుతో పాటు ఆయన చేసే వినోదాత్మక వీడియోలకు, రీల్స్‌కు విపరీతమైన ఆదరణ ఉంది. తీరిక సమయం దొరికినప్పుడల్లా తోటి ఆటగాళ్లతో కలిసి సరదాగా వీడియోలు చేస్తూ అభిమానులతో పంచుకోవడం ఆయనకు అలవాటు. అయితే, తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ పేజీని పూర్తిగా ప్రక్షాళన చేశాడు. ప్రస్తుతం ఆయన ఖాతాలో కేవలం 44 పోస్టులు మాత్రమే మిగిలాయి. అందులోనూ ఎక్కువ భాగం వివిధ వ్యాపార ప్రకటనలకు సంబంధించినవే కావడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ నెలలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో కలిసి అర్ష్‌దీప్ చేసిన ఒక ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. దాదాపు 15 మిలియన్లకు పైగా వీక్షణలు (వ్యూస్) సాధించిన ఆ అరుదైన వీడియోను సైతం అర్ష్‌దీప్ ఇప్పుడు తొలగించాడు. దీంతో ఆరాధ్య ఆటగాడికి అసలు ఏమైంది? ఎందుకిలా పాత జ్ఞాపకాలన్నింటినీ చెరిపేస్తున్నాడంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక బలమైన కారణాలే ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా అర్ష్‌దీప్ సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా అది కాస్తా వివాదాలకు దారితీస్తోంది. కొద్దిరోజుల క్రితం ఆయన విమాన ప్రయాణంలో ఉన్నప్పుడు తీసిన ఒక వీడియో తీవ్ర దుమారం రేపింది. ఆ వీడియోలో తోటి ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ ఈ-సిగరెట్ (వేపింగ్) కాలుస్తూ కెమెరాకు దొరికిపోయాడు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలకు దారితీయడంతో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్రంగా స్పందించింది. లీగ్ మ్యాచ్‌లు ముగిసేవరకు సోషల్ మీడియాలో ఎలాంటి వీడియోలు చేయకూడదంటూ అర్ష్‌దీప్‌ను గట్టిగా హెచ్చరించినట్లు సమాచారం. ఇదిలా ఉండగానే, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు అర్ష్‌దీప్ పంచుకున్న మరో వీడియో వివాదాన్ని మరింత పెద్దది చేసింది. తోటి ఆటగాడు తిలక్ వర్మ చర్మ రంగును ఉద్దేశిస్తూ ‘ఓయ్.. అంధేరా’ (చీకటి) అంటూ అర్ష్‌దీప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. జాతివివక్ష పూరిత వ్యాఖ్యల కిందకు ఇవి వస్తాయంటూ నెటిజన్లు అర్ష్‌దీప్‌పై మండిపడ్డారు.ఈ వరుస వివాదాల నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లపై కఠినమైన నిబంధనలు విధించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇకపై ఆటగాళ్లు తమ వ్యక్తిగత ఖాతాల నుంచి జట్టుకు సంబంధించిన ఎలాంటి వీడియోలను పోస్ట్ చేయకూడదని, ఏవైనా ఉంటే ఫ్రాంచైజీ అధికారిక ఖాతాల ద్వారానే విడుదల చేయాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ మానసిక ఒత్తిడి వల్లే అర్ష్‌దీప్ తన పాత పోస్టులన్నింటినీ డిలీట్ చేసి ఉంటాడని నెటిజన్లు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ జట్టు ఆరంభంలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ తర్వాత వరుస ఓటములతో ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే.

# నేడు సన్‌రైజర్స్, రాజస్థాన్ మధ్య పోరు

ఇక తప్పులు చేయడానికి అస్సలు ఛాన్స్ లేదు. ఓడిపోతే లగేజ్ సర్దుకుని ఇంటికి వెళ్లడమే. ఐపీఎల్ 2026 సీజన్ అత్యంత ఉత్కంఠభరితమైన ముగింపు దశకు చేరుకుంది. లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఇప్పుడు ఎలిమినేటర్ పోరులో ముఖాముఖి తలపడేందుకు సిద్ధమయ్యాయి. లీగ్ పట్టికలో మూడో స్థానంలో నిలిచిన పాట్ కమిన్స్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్, నాలుగో స్థానాన్ని దక్కించుకున్న రియాన్ పరాగ్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ మధ్య ఈ హై-వోల్టేజ్ ఎలిమినేటర్ మ్యాచ్ నేటి రాత్రి జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫైయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఈ సీజన్ లీగ్ దశలో రాజస్థాన్‌పై సన్‌రైజర్స్ పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ హైదరాబాద్ జట్టు విజయం సాధించడంతో మానసికంగా సన్‌రైజర్స్ బలంగా ఉంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ వంటి విధ్వంసకర బ్యాటర్లతో హైదరాబాద్ బ్యాటింగ్ లైన్ అప్ పటిష్టంగా కనిపిస్తోంది. మరోవైపు యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ ఫామ్‌లోకి రావడం రాజస్థాన్ రాయల్స్‌కు కలిసొచ్చే అంశం. అయితే, ముల్లన్‌పూర్ మైదానంలో రాజస్థాన్ జట్టుకు మంచి రికార్డు ఉంది. ఈ సీజన్‌లో ఇక్కడ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ విజయం సాధించడం విశేషం. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు వేదికైన మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ముల్లన్‌పూర్) బ్యాటింగ్‌కు స్వర్గధామంగా పేరుగాంచింది. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన మ్యాచ్‌లలో బ్యాటర్లు పరుగుల వరద పారించారు. చిన్న బౌండరీలు, వేగవంతమైన ఔట్‌ఫీల్డ్ కారణంగా బంతి క్షణాల్లో సరిహద్దులు దాటుతోంది. ఇప్పటికే ఈ మైదానంలో 220కి పైగా భారీ స్కోర్లు కూడా ఎంతో సులువుగా ఛేజ్ అయ్యాయి. మ్యాచ్ ప్రారంభంలో పేస్ బౌలర్లకు కాస్త స్వింగ్ లభించినప్పటికీ, సమయం గడిచేకొద్దీ పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది. ఇక్కడ టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని, రాత్రి వేళ ఛేజింగ్ వైపు మొగ్గు చూపే అవకాశం స్పష్టంగా ఉంది.



ఐపీఎల్ చరిత్రలో ఈ రెండు జట్ల మధ్య రికార్డులను పరిశీలిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ స్పష్టమైన ఆధిక్యంలో కనిపిస్తోంది. ఇరు జట్లు ఇప్పటివరకు 23 మ్యాచ్‌ల్లో ముఖాముఖి తలపడగా, అందులో సన్‌రైజర్స్ ఏకంగా 14 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్ కేవలం 9 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలుపొందింది. అంతేకాదు, ఈ 2026 సీజన్ లీగ్ దశలో జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ పాట్ కమిన్స్ నేతృత్వంలోని హైదరాబాద్ జట్టు రాజస్థాన్‌ను చిత్తు చేయడం విశేషం. హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో 57 పరుగుల తేడాతో, జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ ఘనవిజయం సాధించి మానసికంగా బలంగా ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ లతో పాటు ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ రూపంలో విధ్వంసకర బ్యాటింగ్ లైన్ అప్ ఉంది. ముఖ్యంగా క్లాసెన్ ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. బౌలింగ్‌లో ఇషాన్ మలింగ వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ జట్టు 15 ఏళ్ల సంచలన కుర్రాడు వైభవ్ సూర్యవంశీపై భారీగా ఆశలు పెట్టుకుంది. జైపూర్‌లో హైదరాబాద్‌పై కేవలం 36 బంతుల్లోనే శతకం బాదిన సూర్యవంశీ ఈ మ్యాచ్‌లోనూ కీలకం కానున్నాడు. అతనికి తోడుగా యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్ లతో రాజస్థాన్ బ్యాటింగ్ బలంగా ఉంది. బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలో వికెట్లు తీయడంపైనే రాజస్థాన్ గెలుపు అవకాశాలు ఆధారపడి ఉన్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ దూకుడుకు, రాజస్థాన్ రాయల్స్ వ్యూహాత్మక ఆటతీరుకు మధ్య జరగబోయే ఈ పోరు క్రికెట్ ప్రేమికులకు కంటిమీద కునుకు లేకుండా చేయడం ఖాయం. పంజాబ్ పిచ్‌పై మొదట్లో పేసర్లకు స్వింగ్ లభించే అవకాశం ఉన్నందున టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. మరి రేపు హైదరాబాద్ కేక పెడుతుందో, రాజస్థాన్ రాయల్స్ ప్రతీకారం తీర్చుకుంటుందో చూడాలి!

**రెండు జట్ల అంచనా తుది జట్లు (ప్లేయింగ్ 11):**

సన్‌రైజర్స్ హైదరాబాద్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, లియామ్ లివింగ్‌స్టోన్, పాట్ కమిన్స్ (కెప్టెన్), ఇషాన్ మలింగ, సాకిబ్ హుస్సేన్, శివాంగ్ కుమార్, జీషన్ అన్సారీ.

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), షిమ్రాన్ హెట్‌మైర్, రవీంద్ర జడేజా, డోనోవన్ ఫెరీరా, జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ, నాంద్రే బర్గర్, యష్ రాజ్ పుంజా.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999